స్థాపించు 1925 రిజిస్టర్డు నెం. H15

# గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 13 సంచిక: 301 :: హైదరాబాద్ 3-12-1960 శనివారం :: 4 పేజీలు: 7 నయాపైసలు

**మధ్యప్రదేశ్ గోదాముల్లో 20 వేల టన్నుల గోధుమ ధ్వంసం**

భోపాల్, డిసెంబరు 2

మధ్యప్రదేశ్ ప్రభుత్వ గోదాములలో గత 9 నెలలుగా పడివున్న గోధుమధాన్యం చెడ పురుగులు తిని 20 వేల టన్నుల వరకూ విని యోగ యోగ్యం కాకుండాచెడిపోయాయని ఒక ప్రభుత్వ ప్రతినిధి యీవేళ పి. టి. ఐ. విలేఖరికి తెలిపారు.

**వనపర్తి అభివృద్ధికై రు. 2 లక్షల ఋణం**

ప్రభుత్వానికి పురపాలక సంఘ అభ్యర్థన

వనపర్తి, డిసెంబర్ 2

తృతీయ ప్రణాళికా కాలంలో త్రాగు నీటి సౌకర్య పథకమునకు రు. 1,20,000; మురుగు కాలువల నిర్మాణమునకు రు. 7600 ఋణమివ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరాలని వనపర్తి పురపాలక సంఘం యీ మధ్య సమావేశమై తీర్మానించినది. ఈ విషయంలో ప్రభుత్వ సహకారం తప్పక లభించగలదనిగూడ ఆశించబడుచున్నది.

# లుముంబా అరెస్టు : మళ్లీ లియోపాల్డు విల్లికి చేరిక

## అతనిపై విచారణ జరిపించడానికి మొబుటు తలంపు

### సమితి రక్షణను లుముంబా తిరిగి కోరవచ్చునని అభిజ్ఞుల భావన

లియోపాల్డువిల్లి, డిసెంబరు 2

కాంగో రాజధానిలో దాదాపు గృహనిర్బంధంలోఉండి రహస్యంగా పారిపోయిన మాజీప్రధాని పాట్రిస్ లుముంబా స్టేన్లివిల్లికి పోతున్నవారిలో కసై రాష్ట్ర రాజధాని లులాబర్గులో అరెస్టుచేయబడినట్లు కర్నల్ మొబుటు నేడు ప్రకటించాడు. ప్రత్యేక విమానంలో ఈరాత్రి అతడు మళ్లీ లియోపాల్డువిల్లికి చేర్చబడ్డాడుకూడ.

అయితే ఐక్యరాజ్యసమితి అధికారులుమాత్రం లుముంబా అరెస్టు వార్తను తామైతాము ధ్రువపరచలేదు. నిన్న ఉదయంపూట లుముంబా పోర్టుప్రాన్సిస్ అనుచోట కనిపించాడనీ నిన్నరాత్రికాతడు లులూబర్గు చేరడం అసాధ్యవిషయమనీ కాబట్టి అతని అరెస్టుజరగేఅవకాశం లేదనీ సమితి వర్గాలవారు అంతకుపూర్వం భావించారు. లులూబర్గులోని ఘానా దళాలనుండి యీవార్త నిజానిజాల వర్తమానానికై తామెదురు చూస్తున్నట్లు అప్పుడు సమితి అధికారులు చెప్పారు.

లుముంబా స్వేచ్ఛగలవ్యక్తికాబట్టి అతన్ని అరెస్టుచేయరాదనీ అరెస్టుకాబడుతుంటే నిరోధించనూ రాదనీ సమితి తన అధీనదళాలకు ఉత్తర్వులిచ్చిఉంది కూడా.

లుముంబాను తిరిగి లియోపాల్డువిల్లికి తేవడానికి ప్రత్యేకవిమానము పంపబడినట్లు యీఉదయం మొబుటు అన్నాడు.

లుముంబా అరెస్టయినప్పటికీ లులూబర్గుచుట్టూ లుముంబాకనుకూల ప్రదేశాలే ఉన్నందున అతనిని లియోపాల్డువిల్లికి తేవడం అసాధ్యమేనని అభిజ్ఞులు భావించిన పరిస్థితి అస్తవ్యస్తమైనట్లు కనిపిస్తున్నది.

లుముంబాను దేశద్రోహిగా భావించి క్రుద్ధులైన మొబుటు సైనికులు అరెస్టుచేసి కాల్చివేస్తామనికూడా హెచ్చరించారట. కాని లుముంబాకు అపాయం కలిగించవద్దని మొబుటు వర్తమానంపంపి విమానంద్వారా అతనిని లియోపాల్డువిల్లి తెప్పించారు అతనిని విచారింపజేయ తలపెట్టినట్లు కూడా తెలుస్తున్నది. అయితే లుముంబా మళ్లీ సమితిరక్షణను కోరవచ్చునని అభిజ్ఞులు అనుకుంటున్నారు.

## మధ్యవర్తి పరిష్కారానికి అంగీకరించరాదు

### ఒప్పందాన్ని కుదుర్చుకొన్న తొమ్మిదేండ్లకు మహారాష్ట్ర, మైసూర్‌లు వ్యతిరేకించడం ఆశ్చర్యం

### అసెంబ్లీలో రెండో రోజు చర్చలో సభ్యుల ప్రసంగాలు

హైదరాబాద్, డిసెం 2

రాష్ట్ర శాసనసభలో నదీజలాల పంపిణీ విషయమై ప్రతిపాదించబడిన తీర్మానంపైనిన్నటి ప్రసంగాన్ని కొనసాగిస్తూ ప్రతిపక్ష నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య దేశంలోని ప్రతి నది విషయంలోనూ ఒక బోర్డును వేసి దానిపై నిర్మించబోయే ప్రాజక్టులు, విద్యుచ్ఛక్తి సరఫరా, నదీజలాన్ని పూర్తిగా వినియోగించుకోవడంలాటి అన్ని విషయాలూ ఆ బోర్డు చూసేటట్లు చేయాలని సూచించారు. ఆ బోర్డులో ఆయా రాష్ట్రాలలోని నిపుణులైన ఇంజనీర్లుండాలన్నారు.

నదీ ప్రాజక్టులకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వానికి సలహాలివ్వడానికి అసెంబ్లీ నుండి ఏడుగురు కౌన్సిల్ నుండి ముగ్గురు సభ్యులతో ఒక సలహా సంఘాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని కూడ ఆయన సూచించారు.

మహారాష్ట్ర మైసూరు, ఆంధ్ర ప్రదేశ్‌ల మధ్య నదీజలాల పంపిణీ విషయమై ఉత్పన్నమైన వివాదాన్ని మధ్యవర్తి పరిష్కారానికి నివేదించాలనే సూచననుకూడ శ్రీ సుందరయ్య వ్యతిరేకించారు. వివాదాన్ని ట్రిబ్యునల్‌కుగాని కోర్టుకుగాని అసలే నివేదించరాదన్నారు. రాయబారాల ద్వారా వివాద పరిష్కారానికి మూడు రాష్ట్రాలు ప్రయత్నించాలన్నారు. నిష్పక్షపాతంగా ఉండే మధ్యవర్తినికనుగొనడంకష్టమన్నారు.

మూడు రాష్ట్రాలలోనూ తనపార్టీ సభ్యులున్నందున, యీవిషయమై తన పార్టీ (కమ్యూనిస్టు) లో అభిప్రాయ భేదాలున్నందునయీ అంశాన్ని ప్రత్యేకంగా పరిశీలించానని, 1951 ఒప్పందం చాల సక్రమంగా న్యాయంగా ఉందనని శ్రీ సుందరయ్య అన్నారు. ఇతర రాష్ట్రాలలోని తన పార్టీ మిత్రుల్ని యీవిషయమై ఆంధ్రప్రదేశ్ వాదం సరియైనదని ఒప్పించడానికి కృషి చేస్తానన్నారు.

నదీజలాలు ముఖ్యంగా వ్యవసాయాభివృద్ధికి ఉద్దేశించబడినవనీ, విద్యుచ్ఛక్తి ఉపయోగానికి యితర పద్ధతులున్నవనీ ఆయనన్నారు. నీటి పారుదలకుగాక కేవలం విద్యుచ్ఛక్తికే నీటిని వినియోగించడం జాతీయ సంపదను నాశనం చేయడానికేనన్నారు.

కోయనా నుండి విద్యుచ్ఛక్తికై నీటిని తరలించేపని యిక ఎంతమాత్రం కొనసాగరాదన్నారు.

పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు యీ సందర్భములో జోక్యం కల్గించుకొని అప్పుడు జరిగిన అంతర రాష్ట్రీయ సమావేశంలో విద్యుచ్ఛక్తికై కోయనానీటిని తరలించడానికి పూర్వ హైదరాబాద్, మద్రాసు ప్రభుత్వాలు వ్యతిరేకించినవన్నారు.

అయితే ఆ తరలింపును నిలిపివేయవలసిన బాధ్యతను కేంద్ర ప్రభుత్వం నిర్వహించలేదని శ్రీ సుందరయ్య అన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (స్వ). ప్రసంగిస్తూ దేశ ఐక్యత పరిరక్షణ దృష్ట్యా 1951 ఒప్పందానికి కట్టుబడి ఉండాలన్నారు. దాన్ని తిరగతోడాలనడం "సింహాన్ని ప్రేరేపించడ"మే అవుతుంది. దానివలన యిప్పటికే అనేక సమస్యలతో ఉన్న దేశంలో మరో పెద్ద సమస్య ఉత్పన్నమౌతుంది.

ఆయా ప్రభుత్వాలు రూపొందించిన ప్రాజక్టుల్ని చాల జాగ్రత్తగా పరిశీలించిన తరువాతనే 1951 ఒప్పందం కుదుర్చుకోబడింది. ఆ ఒప్పందాన్ని తిరగతోడాలనే అభ్యర్థన మైసూరు, మహారాష్ట్రాల మధ్య కుదిరిన రహస్య ఒప్పంద ఫలితమని శ్రీ వావిలాల ఆరోపించారు. మహారాష్ట్రలో కోయన ప్రాజక్టుకు అంగీకరించడంవలన తప్పుచేసినట్లు మైసూరు గ్రహించినది.

ఈప్రశ్నను తిరగతోడితే రాష్ట్రాల పునర్నిర్మాణంతో సహా అనేక యితర సమస్యల్ని తిరగతోడవలసి వస్తుందని ఆయనన్నారు. ఈవిషయంలో మధ్యవర్తిత్వ పరిష్కారం కావాలనేసూచనను నిరాకరిస్తూ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి ఏదో విశిష్టమైన మధ్యవర్తి పరిష్కారం అవసరమని చెప్పినట్లు వెలువడినవార్తను ప్రస్తావించారు. ఆ వార్త సరియైనదికాదని ఆశిస్తున్నాలని శ్రీ సంజీవరెడ్డి దాన్ని వెంటనే ఖండించాలనీ అన్నారు. లేకుంటే ఆ ప్రకటన ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలకు చాల హానిచేసి అనేక చిక్కులకు దారితీస్తుందనీ శ్రీ వావిలాల అన్నారు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు (స్వతంత్రపార్టీ) ప్రసంగిస్తూ మధ్యవర్తి పరిష్కారానికి ఆలస్యగా ప్రయత్నాన్ని తీవ్రంగా ప్రతిఘటించారు. ఈ అంశంపై ఒప్పందం కుదిరినందున అసలు వివాదమే లేదన్నారు. ఈ అంశాన్ని తిరగతోడటం న్యాయవిరుద్ధము. ఆఒప్పందం వచ్చే 25 సంవత్సరాలకు ఉద్దేశించబడింది. గతశిసంవత్సరాలుగామిన్నకున్న మైసూరుఇప్పుడు దాన్ని వ్యతిరేకించడం ఆశ్చర్యకరం.

ఈఅంశాన్ని పూర్తిగాపబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు చూడాలనీ, దీనిపై ప్రతిమంత్రి వ్యక్తిగత ప్రకటనలుచేయడం అవాంఛనీయమనీ ఆయనన్నారు.

శ్రీమతి ఎల్లాప్రగడ సీతాకుమారి (కాం) మహారాష్ట్రి, మైసూరు ప్రభుత్వాలవైఖరికి విచారాన్ని వ్యక్తపరిచారు. కేంద్రం యీ విషయమై శ్రద్ధ తీసుకొని 1951 ఒప్పందాన్ని తిరగతోడకుండా మూడు రాష్ట్రాల మధ్య సర్దుబాటు చేయాలన్నారు.

శ్రీ మాధవరావు (కాం) మహారాష్ట్ర ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకిస్తూ కేంద్రం జోక్యం కలిగించుకొని జాతీయైక్యతను పరిపోషించాలన్నారు.

శ్రీమతి చోడగం అమ్మన్న రాజా (కాం) ఒప్పందం కుదిరిన అంశముపై వివాదం రావడము ఎందుకో తనకు బోధపడటం లేదన్నారు. ఈవిషయమయి మద్రాసుప్రభుత్వం గయికొన్న వైఖరిని ప్రశంసించారు. కొద్ది పాటి మార్పులు మినహా ఒప్పందం మారరాదన్నారు.

శ్రీ బద్దం ఎల్లారెడ్డి (కమ్యూ) 1951 ఒప్పందాన్ని తిరగతోడాలనే ప్రతిపాదనను వ్యతిరేకించారు. రాష్ట్ర ప్రభుత్వము యీ విషయమై గట్టి వైఖరిని అవలంబించాలన్నారు. 1951 ఒప్పందము అంతిమమైనదనీ దాన్ని అంతామన్నించాలనీఅన్నారు. చర్చ రేపుకూడ కొనసాగుతుంది.

.....

**ప్రముఖ కళాకారులకు ఫెలోషిప్పులు**

సంగీత నాటకఅకాడమీనిర్ణయం

హైదరాబాద్, డిసెం 2

ఎగ్జిబిషన్ థియేటర్‌లో నాటకకళపై జరగబోయే వాల్గురోజులగోష్ఠి సందర్భంగా డిసెంబర్ 14 వ తేదీ సాయంత్రం 6 గంటలకు అకాడమీ సూచించిన ప్రముఖ వ్యక్తులకు విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు ఫెలోషిప్పులిస్తారు.

అవార్డులు పొందినవారి పేరు: సంగీతం: ద్వారంవెంకటస్వామినాయుడు చిత్తూరు సుబ్రహ్మణ్యపిళ్ళై. బాపూరావు, చింతలపల్లి వెంకటరావు (బెంగుళూరు). రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మగార్లు.

నృత్యం: స్వర్గీయ చెల్లా భారతశాస్త్రులు లక్ష్మీనారాయణశాస్త్రి (వారసులగు), మట్నూరి సూర్యనారాయణ, శ్రీమతి చిత్తజల్లు చిన వెంకట రత్నంగార్లు.

నాటకం: స్థానం నరసింహారావు, బందా కనకలింగేశ్వరరావు, అద్దంకి శ్రీరామమూర్తి, పులిపాటి వెంకటేశ్వర్లుగార్లు.

చలనచిత్రాలు: బి ఎన్. రెడ్డి రేలంగి వెంకట్‌రామయ్య, చిత్తూరు వి. నాగయ్య, శ్రీమతి పసులేటి కన్నాంబగార్లు.

**ఫతేమైదాన్‌లో అగ్ని ప్రమాదం**

స్టేడియమును తిరిగి నిర్మించే ప్రయత్నము

హైదరాబాద్, డిసెం 2

జాతీయ టేబుల్ టెన్నిస్ పోటీలు నిర్వహింప బడుచున్న ఫతేమైదాన్‌లో తాత్కాలికముగానిర్మించబడిన స్టేడియంనేటి తెల్లవారు ఝామున అగ్నికి ఆహుతియైదాదాపు రు.75000 నష్టము కలిగింది.

(ఈవార్తను క్లుప్తముగా నిన్నటి పత్రికలోనే యిచ్చాం సం॥).

గతరాత్రి ఆటల పోటీలు 12 గంటల వరకు నిర్వహింపబడిన తర్వాత కొద్దిమంది కావలాదార్లు తప్ప అందరు స్టేడియము వదలిపోయారు. దాదాపు 2 గంటల సమయ మప్పుడు 8000 మందికి వసతి కల్పింపబడిన పెద్ద స్టేడియము మధ్య కప్పుపై నిప్పుకణములు తేయుటను కావలాదారులు చూచారు. ఫైర్ యింజన్లు అపాయ స్థలానికి చేరులోగా దాదాపు సగము స్టేడియము తగులబడింది. ఫైర్ యింజన్లకు నీటి ఎద్దడి కొంతవరకు కలిగింది. నీరు లభించినా మంటల నార్పుటలో ఎన్నో చిక్కులు కలిగినవి. తుదకు స్టేడియమంతా దగ్ధమై పోయింది.

ఒక్కొక్కటి రు. 500 విలువచేసే 8 టెన్నిస్ బల్లలు, రు. 6000 విలువగల కాడ్‌స్కిర్ పరికరాలు విద్యుత్ ఫిట్టింగులు,కిరాయకు తేబడినసోఫాలు కుర్చీలు మొదలగునవి అగ్నికాహుతి యైనవి.

నేటి ఉదయము ఐ.జి పి. శ్రీ పి.కె. కె నంబియార్, తదితర పోలీసు అధికారులు యీ దుస్సంఘటన జరిగిన స్థలాన్ని దర్శించారు.

తిరిగి తాత్కాలిక స్టేడియమును ఏర్పాటుచేసి ఆటకొనసాగించే ప్రయత్నము జరుగుతున్నది.

పై ప్రమాదము విద్యుత్ లోపము వల్ల జరిగినదని భావింప బడుచున్నది.

**న్యూయార్కు ప్రత్తి**

| | | |
|---|---|---|
| న్యూయార్కు, డిశంబరు | 2 | |
| ప్రారంభం | 32 | 15 |
| ముగింపు | 32 | 17 |

## దేశభక్తులు, స్వాతంత్ర్య యోధుల స్మారక చిహ్నాలు

### కేంద్ర నిర్మాణాల శాఖ ఉపమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 2

ఢిల్లీలోని ఎర్రకోట ప్రాకారం ఎదుట మృతవీరుల స్మారకచిహ్నాన్ని 9,80,000 రూపాయల వ్యయంతో నిర్మించడానికి భారత ప్రభుత్వం మంజూరుచేసింది. రాజఘాట్‌లోని మహాత్మాగాంధి సమాధి నిర్మాణ కృషి కేంద్రగృహాలు, నిర్మాణాలు, సరఫరాల మంత్రిత్వశాఖ నిర్వహిస్తున్నది. మొదటిదశ నిర్మాణానికి 84.69 లక్షల ఖర్చుకాగలదు. ఆ నిర్మాణం ప్రారంభమైంది. ఆ సమాధికిగాను 171 ఎకరాల ప్రభుత్వభూమి సేకరించబడుతుంది. మొత్తం ఖర్చు అంతా ప్రభుత్వమే భరిస్తుంది.

ఆజాద్ స్మారకఅస్పత్రి అంటూ ఏమీలేదు. మౌలానా ఆజాద్ పేరుతో వైద్యకళాశాల, హాస్టళ్ళను కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ అజ్మాయిషీ క్రింద నిర్మిస్తున్నారు. అందుకయ్యే 72 లక్షల రూపాయలనుకూడా ప్రభుత్వమే భరిస్తుంది. కేంద్ర వైజ్ఞానిక పరిశోధనలు సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ మంజూరుచేసిన గ్రాంటుతో ప్రయివేటు వాస్తుశాస్త్రజ్ఞులూ, ఇంజనీర్లలో ఆజాద్ భవనం అన్న ఒక భవనం 9.20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించారు, తిలక్ స్మారకచిహ్నం నిర్మాణానికి రత్నగిరిలో లోకమాన్యుడు జన్మించిన ఇంటిని ప్రభుత్వం 80 వేల రూపాయలకు కొన్నారు. కేంద్రనిర్మాణాలు గృహాలు, సరఫరాలశాఖ ఉపమంత్రి శ్రీ అనిల్ కె. చందా యిటీవల రాజ్యసభలో శ్రీ దయాభాయ్ వి. పటేల్ ప్రశ్నకు యిచ్చిన లిఖిత సమాధానంలో తెలియచేశారు.

**ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ గ్రామీణ నీటిసరఫరా పథకం నిర్వహణ**

ఆంధ్రప్రదేశ్ కడప జిల్లాలో పులివెందల తాలూకాలో 1959 జూలైనుంచి జాతీయ గ్రామీణ నీటిసరఫరా పారిశుద్ధ్య పథకము నిర్వహించబడుతోంది ఈ పథకము నిర్వహణకు రూ. 9.50 లక్షలు ఖర్చు అవుతుందని అంచనా. ఈప్రాంతంలోని 28గ్రామాలలోనూ 22గ్రామాలలో యీపథకం అప్పుడే నిర్వహించబడింది. 1962 మార్చి నాటికి పూర్తవుతుందని భావించబడుతోంది.

ఈనెల 1వ తేదీన లోకసభలో శ్రీ రామిరెడ్డి అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానము చెబుతూ కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ డి. పి కర్మార్కర్ పై విషయము తెలియజేశారు. ఆ ప్రశ్నలో మరో భాగానికి సమాధానం చెబుతూ, యీపథకాన్ని రాష్ట్రప్రభుత్వము అమలు జరుపుతోందనీ, అందువల్ల 1960-61వ సంవత్సరము ఆఖరుకు యీ పథకాన్ని నిలిపివేయాలన్న ప్రతిపాదన వుందన్న విషయం తమకు తెలియదనీ, 1960 61వ సంవత్సరము ఆఖరుకు అయ్యేఖర్చును గురించిన సమాచారముకూడాతమకు తెలియదనీ కర్మార్కర్ చెప్పారు.

జాతీయ నీటిసరఫరా, పారిశుద్ధ్య కార్యక్రమము క్రింద నీటిసరఫరా, పారిశుద్ధ్య పథకాలకు రాష్ట్రప్రభుత్వాలకు కేంద్ర సహాయము క్రింద 1960-61వ సంవత్సరానికి 146.60 లక్షల రూపాయలు కేటాయించబడినవనీ, యాయిను ప్రాంతాలలోని గ్రామ, నగర నీటిసరఫరా పథకాలకు వ్యయము నిమిత్తము 1960-61వ సంవత్సరపు బడ్జెట్ గ్రాంటులో 84 లక్షల రూపాయలు కేటాయించారనీ, 1961-62వ సంవత్సరానికి కేటాయింపులు జరుగవలసి వున్నదనీ దేశములోని గ్రామాలన్నింటిలోనూ త్రాగునీటి సరఫరా సౌకర్యాలు కల్పించడానికి తేదీ ఏదీ నిర్ణయించబడలేదనీ కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ డి పి కర్మార్కర్ లిఖిత సమాధానములో తెలియజేశారు.

**ఖైదీలకు క్షమాభిక్ష**

1960 ఏప్రిల్ 1 నుంచి అక్టోబరు 31 వరకూ 24 మంది ఖైదీలకు మరణశిక్షను ఆజన్మ కారాగారవాస శిక్షగా మార్చారు. మరో ఏడుసంవత్సరాలలో జైలు శిక్ష తగ్గించారు.

లోకసభలో శ్రీ పంగార్కర్, శ్రీ డి. సి. శర్మ అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకముగా సమాధానము చెబుతూ, దేశీయాంగ మంత్రిత్వశాఖలో మంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ పై విషయము తెలియజేశారు.

**పార్లమెంటరీ వ్యవహారాలకు ప్రత్యేక శాఖ**

నెలకొల్పాలని సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ సిఫార్సు

హైదరాబాద్, డిసెం 2

ఆంధ్రప్రదేశ్ శాసనసభ సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ యీపనిని కొనసాగించడానికై శాసనసభ మంత్రాంగానికి చేరుస్తూ పార్లమెంటరీ వ్యవహారాల శాఖను ఏర్పాటు చేయాలని రాష్ట్రప్రభుత్వానికి సిఫార్సు చేసింది. కమిటీ మూడో నివేదికను అధ్యక్షుడు శ్రీ రొక్కం లక్ష్మీనరసింహం దొర నేడు శాసనసభకుసమర్పించారు.

సబార్డినేట్ లెజిస్లేషన్‌పని యిటీవలగా పెరిగిపోతున్నదనీ ప్రభుత్వశాఖలు సకాలానికి నియమాల్ని శాసనసభ దృష్టికి తేవడంలేదనీ ఆ నివేదిక పేర్కొన్నది.

తగినంత సిబ్బందితో ఒక అసిస్టెంట్ సెక్రటరీతోశాసనసభా సెక్రటేరియట్‌లో దీనికి ప్రత్యేక విభాగాన్ని నెలకొల్పాలనికూడా కమిటీ పేర్కొన్నది.

## బెరుబారి మార్పిడి: నెహ్రూ సమర్థన

న్యూఢిల్లీ, డిసెం 2

బెరుబారి ప్రాంతానికి బదులు మరోప్రాంతాన్ని దఖలు పరచడానికి ఇంతవరకు ఎట్టి సంప్రదింపులూ పాకిస్తాన్‌తో జరుగలేదని నేడు లోకసభలో ప్రధాని శ్రీ నెహ్రూ ప్రకటించారు.

బెరుబారి మార్పిడి విషయమై కేంద్రానికి పశ్చిమ బెంగాల్‌కు మధ్య ఏర్పడిన అభిప్రాయ భేదాన్ని దురదృష్టకరమని ప్రస్తావిస్తూ శ్రీ నెహ్రూ తానీ సమస్యపై అన్నివిషయాలు సభవారి ముందుంచి అనుమానాలు తీర్చదలిచారన్నారు.

బెరుబారి బదులు మరోప్రాంతాన్ని స్వీకరించడానికి పాకిస్తాన్ అంగీకరించబోదని యీ మధ్య పాక్ అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్ ప్రకటించియున్నాడు ఇది ఇలాఉండగా బెరుబారి మార్పిడిని గురించి ప్రధాని నెహ్రూ అభిప్రాయాలతో వ్యతిరేకిస్తూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డా॥ రాయ్ నిన్న పశ్చిమబెంగాల్ శాసనసభలో ప్రకటన చేయడమేగాక సమార్జిత ప్రాంతాల లీనీకరణ బిల్లును ఈశాసనసభకు పరిశీలనకు పంపడము సబబుకాదని శాసనసభ తీర్మానించడము కూడా జరిగింది. ఈపరిస్థితిని చర్చించాలని శ్రీ వాజపేయి (జనసంఘ), శ్రీ త్రిదిబ్ కుమార్ చౌదరి (ఆర్.ఎస్.పి.) వాయిదా తీర్మానాలు తెచ్చారు.

బెరుబారి మార్పిడికి చెందిన న్యాయాంశాలను చర్చించడానికి ప్రధాని నెహ్రూ అంగీకరించినప్పటికీ స్పీకర్ శ్రీ అయ్యంగార్ అప్రతిపాదనను (శ్రీ చౌదరిది) త్రోసివేశారు. తరువాత శ్రీ వాజపేయి ప్రతిపాదనను సోమవారానికి వాయిదా వేశారు.

బెరుబారి మార్పిడిపై సుప్రీంకోర్టు తీర్పు ననుసరించి కేంద్ర న్యాయాధికారాల సలహా ననుసరించి చట్టము తయారు చేయబడిందనీ కాని పశ్చిమ బెంగాల్ న్యాయ నిపుణులు భిన్నాభిప్రాయం కలిగి ఉన్నారు. కాబోలు ననీ యీసమస్యపై న్యాయ విషయకముగానేకాక మానవ జనాభాదృష్ట్యా కూడా ఎంతోఆలోచించియే నిర్ణయం గైకొనబడిందనీ శ్రీ నెహ్రూ అన్నారు.

**అకిహిటో దంపతుల గౌరవార్థం రాష్ట్రపతి విందు**

న్యూఢిల్లీ, డిసెం 2

జపాన్ యువరాజు అకిహిటోదంపతుల గౌరవార్థం యీవేళ రాష్ట్రపతి భవన్‌లోని మొగల్ గార్డెన్స్‌లో రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ విందు చేశారు. ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, ప్రధానిజవహర్లాల్, కేంద్ర మంత్రులు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, పార్లమెంటు సభ్యులు ప్రముఖ పౌరులు అధికారులు హాజరయ్యారు.

నేడు అకిహిటో నేషనల్ ఫిజికల్ లేబరేటరీ, ఇండియన్ అగ్రికల్చరల్ రిసెర్చ్ సంస్థను సందర్శించారు.

.....

**ఈజిప్టులోని బెల్జియం బ్యాంక్ జాతీయకరణ**

ప్రెసిడెంట్ నాసర్ ప్రకటన

కైరో, డిసెం 2

ఈజిప్టులోని బెల్జియన్ మరియు అంతర్జాతీయ బ్యాంక్ కైరోలోని ఎలక్ట్రిక్ రైల్వేలు, ఓక్స్ కంపెనీలను జాతీయం చేసినట్లు, కైరో ట్రాంవే కంపెనీ, కైరో ఎలక్ట్రిసిటీ కంపెనీలనుస్వాధీనపర్చుకొన్నట్లు ప్రెసిడెంట్ నాసర్ ప్రకటించారు.

లియోపాల్డువిల్లి లోని బెల్జియన్ రిపబ్లిక్ సిబ్బంది మొత్తాన్ని ప్రెసిడెంటు కనుపుబు తిరిగివిలిచినతరువాత నాసర్ ప్రకటన వెలువడింది.

**సికింద్రాబాదులో 48 గురు సంఘ విద్రోహుల పట్టుబడి**

హైదరాబాద్, డిసెం 2

అసిస్టెంట్ పోలీస్ కమిష్నర్ శ్రీ లియాఖత్ అలీ సంఘవిద్రోహకచర్యల నరికట్టుటకై సికింద్రాబాద్‌లో జరిపిన దాడుల ఫలితంగా 9 గురు స్త్రీలతో కలిపి మొత్తం 48 గురు పట్టుబడ్డారు. వీరిలో 9 గురిపై వ్యభిచార నేరము 28 గురిపై అక్రమంగా మద్యమమ్మిన నేరము 16 గురిపై సట్టా జూదము ఆడిన నేరము ఆపాదింపనైనది.

**పాలసీదార్లకు భీమా కార్పొరేషను బోనసు**

1961 మధ్యలో ప్రకటించబడుతుందని మురార్జీ వెల్లడి

న్యూఢిల్లీ, డిసెం 2

జీవితభీమా కార్పొరేషను 1961 మధ్యలో పాలసీదార్లకు బోనసును ప్రకటించగలదని ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ నేడు లోకసభలో ఒకప్రశ్నకు జవాబిస్తూ అన్నారు

బోనసురేట్లు, కార్పొరేషనుఆస్తి, ఆస్పులఅంచనా పరిశీలించి బోనసు కార్డుల్ని తయారుచేస్తారని ఆయన అన్నారు.

1955కి కూడా బోనసు ఇవ్వబడుతుందన్నారు.

...—

**నగరంలో సాంఘిక విద్యావారం**

హైదరాబాద్, డిసెం 2

సాంఘిక విద్యాప్రదర్శన, సాంఘిక విద్యావారము నిన్న ఆంధ్ర యువతి మండలి ఆవరణలో విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ డా॥ వి. సి. వామన్ రావుచే ఆరంభింప బడినవి. ప్రారంభోత్సవమునకు విద్యాశాఖ ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ కె. జగన్నాథం అధ్యక్షతవహించారు.

సాంఘిక విద్యా విధానమును గురించి ప్రొఫెసర్ ఎమ్ బి. హుసేన్, శ్రీ డి ఎల్. ఆనందరావు, శ్రీమతి సీతామహారి మాట్లాడారు. హైదరాబాద్‌లో సాంఘిక విద్య సమగ్ర చరిత్రను శ్రీ కేసరి హనుమాన్ వివరించారు. హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ మనోహరరావు మొదటసభికులకు ఆహ్వానం చెప్పారు.

అవిద్యను, సాంఘిక, ఆర్థిక రెడ్డలను, అవిజ్ఞాన రోగమును నిర్మూలించుటకై సాంఘిక విద్యా ఉద్యమం ఉద్దేశింపబడినదని శ్రీ వామన్ రావు తమ ప్రారంభోపన్యాసములో చెప్పారు.

గ్రామ ప్రాంతాలందు సాంఘిక విద్యా కార్యక్రమాల నిర్వహించుటలో కార్యకర్తలు మిక్కిలి ఉత్సుకతో పాల్గొనాలని శ్రీ జగన్నాథం కోరారు. ప్రదర్శనచే ప్రభావితులైన శ్రీ జగన్నాథం వాటిని గ్రామ ప్రాంతాలందు గూడ నిర్వహించాలని అన్నారు.

తుదిలో వినోద కార్యక్రమాలు నిర్వహింపబడినవి.

**శ్రీకూరపాటివెంకట లక్ష్మీనరసింహం**

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియామకం

కొత్తఢిల్లీ, డిసెంబరు 2

ఆంధ్రప్రదేశ్ హైకోర్టులోఅదనపు న్యాయమూర్తిగా శ్రీ కూరపాటి వెంకటలక్ష్మీనరసింహం పెండేళ్ళకొరకు నియమిస్తూ రాష్ట్రపతిఉత్తర్వుచేశారు. ఈ నియామకం డిసెంబర్ 9 నుండి అమల్లోకి వస్తుంది.

.....

**పశ్చిమ జర్మనీలో భారత రాయబారిగా శ్రీ వి.పి. మీనన్**

న్యూఢిల్లీ, నవం 2

అర్జెంటీనాలో ప్రస్తుత భారత రాయబారిగా వున్న శ్రీ పశాన్ అత్యుత్తమ మీనన్ పశ్చిమ జర్మనీలో భారత రాయబారిగా నియమించబడినారనీ, 1961 జనవరిలో వారు ఆ కొత్త పదవిని స్వీకరించవలసిందనీ కేంద్ర విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ నేడొక పత్రికా ప్రకటనలో తెలియచేసింది.

ప్రదర్శింపబడుచున్నవి.

**అజంతా సైకిళ్ళు**

* గట్టిదనము
* మన్నిక
* సులభముగ నడుపుట
* సరమైనధరలు.

అన్ని రకముల అజంతా సైకిళ్ళు దిగుమతి అయినవి.

—తయారీచేయువారు—

**బి. కిషన్‌లాల్ సైకిల్ ఇండస్ట్రీ**

ఆఫీసు. ఉస్మాన్‌గంజ్ హైదరాబాద్ ఫోన్: 4868. (ఆ-ప్ర)

ఫ్యాక్టరీ: మాస్‌రోడ్ నిజామాబాద్ ఫోన్: 177. (ఆ-ప్ర)

వివరములు తెలుసుకోండి!

A. A.

## పెద్ద ఉప్పలలో అంతర్జాతీయ ప్రబుద్ధ సంస్థ

### డాక్టర్ రావాడచే ప్రారంభోత్సవము

పెద్దఉప్పల, డిసెం 2

నూతనముగా ప్రతిపాదింపబడిన అంతర్జాతీయ ప్రబుద్ధ సంస్థ, (ఐ. ఓ. జి. టి.) నేటి సాయంత్రము 3-30 గంటలకు డా॥ ఆర్. సత్యనారాయణ గారిచే (సైకాలాంగ్ కాలేజి ప్రిన్సిపాల్) ప్రారంభోత్సవం గావింపబడినది. దీనికి మాగ్రామ పెద్దలును మరియు ఇతర సంస్థా సభ్యులును విచ్చేసిరి. 3-30 గంటలకు సత్యనారాయణ గారిచే ఐ. ఓ. జి. టి. యొక్క పతాకము నెగుర వేయబడినది. పతాక సమారోహణము తరువాత సత్యనారాయణగారు ఈ సంస్థను గూర్చి ముచ్చటించిరి. ఐ. ఓ. జి. టి. అను సంస్థలు కేవల మాంధ్ర ప్రదేశమునందే కాక యావత్ప్రపంచము నందును స్థాపింపబడి యున్నవి. ఇది ఒక పార్టీకిగాని, జాతికిగాని, లేక మతానికిగాని సంబంధించినది కాదు. దీని ముఖ్యోద్దేశములు రెండే రెండు. మానవుల యందు సోదర ప్రేమను కలిగియుండుట రెండవది మద్యపాన నిషేధము. మన రాష్ట్రమునందు నేడే మద్యపానము విరివిగా ప్రచారము గావింపబడినది. దీనిని అరికట్టుటకై ఈ సంస్థ సభ్యులు ఏ విధముగపాటుపడ వలయునో తెలిపిరి. సభ్యులందురును ఆవరణలో కూర్చున్న తరువాత ప్రముఖ వ్యక్తులచే ఉపన్యాసము లివ్వబడినవి. మా సంస్థ సభ్యులు సైతము మాటలాడిరి. తరువాత ప్రముఖ వ్యక్తులను పూలహారములచే అలంకరణ గావించిరి.

అల్పాహారముతో నాటి సమావేశము ముగింపబడినది. విశ్వనాథంగారు సంఘ సభ్యుల యొక్క విధులను తెల్పుచు తమ గంభీరోపన్యాసమును ముగించిరి.

రాత్రి 7-30' గంటలకు ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖ వారిచే చలనచిత్ర ప్రదర్శనము గావింపబడినది.


**డాక్టర్ ఎం. కె. పండిట్**

ప్రిన్సిపాల్ మెడికల్ కాలేజి
మొహతెమీం ఉస్మానియాఆసుపత్రి
(పెషెంట్స్) ఇట్లు వ్రాయుచున్నారు:
నేను గత కొలది దినములలో డాక్టర్ లుఖ్మాన్‌గారితో కలియుట తటస్థించినది. వారితో నా కంటి పరీక్ష చేయించితిని. ఎందుకన నా కంటి అద్దములవలన బాధ చెందుచుంటిని. నా కంటి పరీక్ష చేసినందుకుగాను నాకు తృప్తి కలిగి ఆనందము చేకూరినది. మంచిగా పరీక్షించిరి. వీరు కంటి పరీక్షలో చాలా నేర్పరి అనుటలో ఏలాంటి సందేహము లేదు. వారు రెఫ్రాక్షన్ టెస్టు (కంటి పరీక్ష చేయు చీకటి గది)లో చాల నేర్పరి. నేను నా మిత్రుల ద్వారా వారి సంగతివిని నా వయస్సుకు అనుగుణ మంచి అద్దములు ఇవ్వగలరని నమ్మితిని. నా నమ్మకము నిజమగుటయైనది. వారు పరీక్షించి యిచ్చిన అద్దములు ఇప్పుడు వాడుచున్నాను. చాల నమ్మకమైనవి నా కండ్ల కొరకు వారు ఇచ్చిన మందు చాల లాభకరమైనది. వీరి ప్రతిపని ప్రతి భావంతముగా ఉండునని నా అనుభవమువల్ల తెల్పుచున్నాను. వీరు తమ ప్రతిభతో చాలా కాలము ప్రజాసేవ చేయుదురుగాక యని దేవుని ప్రార్థిస్తున్నాను. రెఫ్రాక్షన్ అనునది ఒకకళ. మరియు డాక్టర్ గారు ఈ కళలో అనుభవముగల ఉపాధ్యాయుడు.

సం॥ ఎం. కె. పండిట్,
(ఎం. ఎ. ఎం. ఆర్. సి. పి. డి ఎం. టి. బి. డి.)
కాచీగూడ, స్టేషన్‌రోడ్,
హైద్రాబాద్.



**భారత ప్రభుత్వము**

ఆహార, వ్యవసాయమంత్రాంగము
నెం 2 (17)/60-ST. I
(P & D)-A.

హైద్రాబాద్‌లోని భారత ప్రభుత్వ గోదాములలో నిల్వయున్నట్టి సుమారు 800 మణుగుల బియ్యమును డిప్యూటి డైరెక్టర్ (ఆహార) "గ్రీన్ గేట్" సైఫాబాద్, హైద్రాబాద్ వారి కార్యాలయములో 16-12-1960 ఉదయం 11-0 గం. రీజనల్ డైరెక్టర్ (ఆహార) సదరన్ ప్రాంతము మద్రాసు వారిచే వేలములో అమ్మబడును. వేలం నిబంధనలు షరతులను డిప్యూటీ డైరెక్టర్ (ఆహార) హైద్రాబాద్ మరియు రీజనల్ డైరెక్టర్ (ఆహార) 64, లజ్‌చర్చి రోడ్, మద్రాసు-4 నుండి దరఖాస్తుపైన ఉచితముగా పొందవచ్చును.

DA-540 (28)/60



కార్తీకసం॥ మార్గశిర శు॥ పూర్ణిమ
ఉ 9.54 రోహిణి రా 8.56
ప వ 12-15 మొ॥ 1-59 వరకు
రా వ 7-8 మొ॥ 4 52 వరకు
(శాలివాహన శకము॥ 12 9-1882)
1960 డిసెంబరు 3 శనివారము


"అప్పటికిదోచి నట్టులు దప్పకుండ
నమవుతో ధృతి గల్గి కార్యంబు నడపు
నతడు ప్రాప్తకాల జ్ఞాఖ్యునట్లపోలె బరమ
సంశయమయ్యెడు బ్రదుకు గాంచు."

- భారతము (శాంతి)


# గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

1960 డిసెంబర్ 3

శని వారము


## లక్నో విశ్వవిద్యాలయం

తిరిగి లక్నో విశ్వవిద్యాలయమున విద్యార్థుల ఆందోళన ప్రారంభమైనది. నాలుగు నెలల క్రిందట యిటువంటి ఆందోళన జరిగి విశ్వవిద్యాలయమును కొంత కాలము మూసివేయవలసివచ్చిన పరిస్థితి పత్రికా పాఠకులకు జ్ఞప్తియుండవచ్చును. తిరిగి యింత త్వరలోనే మరల విద్యార్థుల ఆందోళన చెలరేగగలదనియు, యిందువలన యింకొకసారి విశ్వవిద్యాలయమును మూసివేయవలసిరాగలదనియు అనుకొనియుండలేదు. కాని రెండు రోజులు లక్నో విశ్వవిద్యాలయమును అనివార్యముగా మూసివేయవలసివచ్చినది. ఇది సంతాపకరమైన సంగతి. ఈపరిస్థితి యెంతవరకు కొనసాగునో, దీని ప్రభావము విశ్వవిద్యాలయముపైన యేవిధముగా పడగలదో చెప్పుటకు వీలు లేదు.

లక్నోనుండి వచ్చిన వార్తల ప్రకారము విశ్వవిద్యాలయాధికారుల ప్రకటన జరిగిన తరువాత విద్యార్థులు దౌర్జన్యమునకు గూడ దిగినట్లు తెలియుచున్నది. ఇది క్రొత్తది యేమియును కాదు. ఇంతకుముందుగూడ యీ విశ్వవిద్యాలయములోను, మరికొన్ని విశ్వవిద్యాలయాలలోను విద్యార్థులు దౌర్జన్యయుతమైన చర్యలను గావించియున్నారు. ఇది మిక్కిలి దురదృష్టకరమైన విషయము. ఈ చర్యల ఫలితముగా ఆస్తినష్టము, ప్రాణ నష్టముగూడ జరిగినట్లు తెలియుచున్నది. విద్యార్థులు తీసిన ఊరేగింపులో క్రోధపూరితమైన, నిందాత్మకమైన నినాదాలు గావించి విశ్వవిద్యాలయోపాధ్యక్షులను, అధికారులను దూషించుచు ఆర్భాటము జరిపినట్లు తెలియుచున్నది. కొంత కాలము క్రింద డిసెంబర్ నెలలోనుంచబడిన విద్యార్థి నాయకుడు విడుదలయై యీ ఊరేగింపుకు నాయకత్వము వహించినాడని తెలియుచున్నది. విద్యార్థులు శాసనోల్లంఘనము గావించి నిర్బంధించబడవలసిన పరిస్థితి మిక్కిలి శోచనీయమైనది; అత్యంత విచారకరమైనది.

కొన్ని సంవత్సరాలనుండి విద్యార్థులలో ఆందోళనాత్మకమైన మనస్తత్వము అభివృద్ధి పొందుచు చీటికిమాటికి ఉద్యమాలను లేవదీసి, హింసాత్మక విధానాలను అనుసరించు ప్రయత్నాలు గావించు పద్ధతి వ్యాపించుచున్నట్లు కనుపించుచున్నది. ఉత్తర దేశ విశ్వవిద్యాలయాలయందేగాక కొన్ని దక్షిణ విశ్వ విద్యాలయాలలో గూడ యిటువంటి ప్రయత్నాలు తలయెత్తినవి. యువజనోత్సవాలలో దౌర్జన్యము చెలరేగిన నిదర్శనాలుమన యెదుటనున్నవి. ఈ పరిస్థితిని గమనించినప్పుడు విద్యార్థుల మనస్తత్వములోను, ఆలోచనా విధానములోను మార్పు రావలసిన ఆవశ్యకత వెల్లడియగుచున్నది. విద్యార్థి దశ మిక్కిలి ముఖ్యమైనది; విశేషించి విశ్వవిద్యాలయాలలోని యువతీ యువకులు రేపటి పౌరులుగా తమ వ్యక్తిత్వాలను వికసింపజేసికొనవలసియుండును. భావి తరముల మహత్తర బాధ్యతల నిర్వహించుటకు కావలసిన వైజ్ఞానిక, నైతిక శక్తి సామర్థ్యాలను విద్యార్థి దశలో సంపాదించవలసియుండును. ఈ సత్యమును నేటి విద్యార్థులు గమనించి, తగు రీతిగా వ్యవహరించుట మిక్కిలి అవసరము. విద్యార్థులకు కొన్ని యిబ్బందులు, కొన్ని సమస్యలు ఉండవచ్చును. కాని ఆ యిబ్బందులను తొలగించుకొనుటకు, ఆ సమస్యలను పరిష్కారము చేసికొనుటకు కార్మికులు అనుసరించునట్టి విధానాలను అనుసరించుట సరియైన పద్ధతి కాజాలదు.

విశ్వవిద్యాలయాల అధికారులు, అధ్యాపకులుగూడ విద్యార్థుల యిబ్బందులను, సమస్యలను సానుభూతితో అర్థము చేసికొని వానిని దీర్చుటకు సర్వదా సంసిద్ధులైయుండుట మిక్కిలి అవసరము. ప్రభుత్వ కార్యాలయాలలో ఉన్నత ఉద్యోగి క్రింది ఉద్యోగులపైన అధికారము చెలాయించునట్లుగా, విద్యార్థులమీద విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు అధికారము చెలాయించుట సరియైన పద్ధతి కాజాలదు. విద్యార్థులకు అధ్యాపకులపైన గౌరవము మరియు అధ్యాపకులకు విద్యార్థులపైన వాత్సల్యము మన దేశములో పరంపరానుగతముగా వచ్చుచున్న ఉత్తమ సాంప్రదాయము. మన విశ్వవిద్యాలయాల వాతావరణము నిర్మలము గావలెననినచో యిటువంటి సాంప్రదాయాలను పాటించుట మిక్కిలి అవసరము. క్రమశిక్షణ మిక్కిలి ముఖ్యమైనది. క్రమశిక్షణను పాటించుటకు విద్యార్థులు అంగీకరించకపోవుట మంచిది కాదు. మన దేశములో యీనాడు విద్యారంగమున గోచరించుచున్న అరాజకశక్తులు నిష్క్రమించి. సక్రమ అధ్యయనమునకు అనుకూలమైన పరిస్థితులు సాధ్యమైనంత త్వరగా కలుగవలసియుండును.

## నిజామాబాద్ జిల్లా పరిషత్

### స్టాండింగ్ కమిటీ సమావేశం

నిజామాబాద్, డిసెం 2

నిజామాబాద్ జిల్లా పరిషత్తు స్టాండింగ్ కమిటి సమావేశం శ్రీ దిల్ ఖుష్ రాం ఐ. ఎ. ఎస్. జిల్లా కలెక్టరు అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశమునందు జిల్లా రాబీ క్యాంపెయిన్‌కొరకు రూ. 60,000 కేటాయించి యుండిరి. ఈ రూపాయలు మొత్తం సమితులకు పంచుటకు తీర్మానించినారు.

### ఆర్మూరులో హెచ్. యస్. సి. సెంటర్

ఆర్మూరు తాలూకా యందు యస్.యస్.సి. సెంటరు ప్రభుత్వము తరఫునుండి ఏర్పాటుఅయియుండెను, ఈ సెంటరు ఖర్చుకొరకు రు. 6000. జమ చేయుటకు తీర్మానించబడినది.

# గోవాపై చారిత్రక హక్కుల్ని ఇండియా గుర్తించడం లేదట

## పోర్చుగల్ ప్రధాని సాలాజర్ వితండ వాదం

లిస్బన్, డిసెం 2

పోర్చుగల్ ప్రధాని డా॥ అంటోనియోడి ఆలివీరా సాలాజర్ యిక్కడ జాతీయ శాసన సభలో ప్రసంగిస్తూ భారతీయ నాయకులు గోవాలోని పోర్చుగల్ చారిత్రికహక్కుల్ని గుర్తించలేక పోవడంపట్లఆశ్చర్యాన్ని వ్యక్తపరిచారు.

పోర్చుగల్‌కు వ్యతిరేకంగా విచక్షణా సహితమయిన తీర్మానాలు చేసిన సమితి జోక్యాన్ని సహించమన్నారు.

భారతదేశం తాను కోల్పోయిన ప్రతిష్ఠను తిరిగి పొందడానికయి సమితిలో పోర్చుగల్‌పై ఆసియా-ఆఫ్రికా వ్యతిరేకతను సృష్టిస్తున్నదని ఆయనన్నారు. పోర్చుగల్ సరిహద్దులపై యిబ్బందుల్ని అధికతరం చేయడముద్వారా గోవాపై క్లెయింలకు ఎక్కువ సాకర్యాల్ని కోరుతుందన్నారు.

గోవాపైనేగాక తూర్పు ఆఫ్రికాపైకూడ భారత దేశానికి అలాంటి ఆలోచనఉన్నదని డా॥ సాలాజర్ అన్నారు.

పోర్చుగల్ ఆఫ్రికాకు స్వయంనిర్ణయాధికారం త్రోసివేత

పోర్చుగల్ ఆఫ్రికా సావరాలకు స్వయంనిర్ణయాధికారాన్ని ఇచ్చే సూచనను పోర్చుగీసు ప్రధాని డా॥ అంటోనియోడి ఆలివీరాసాలాజార్ త్రోసివేశారు.

సాలాజార్ జాతీయ శాసనసభలో ప్రసంగిస్తూ పోర్చుగీసుసరిహద్దులక్షత "సాంఘిక, చారిత్రక" అంశమని అన్నారు.

పోర్చుగీసు ఆఫ్రికా స్వాతంత్ర్యం ప్రశ్న ఉదయించదన్నారు. రిఫరెండముగాని, స్వయంనిర్ణయాధికారముగాని ఉండవన్నారు

అంతర్గత వ్యవహారాలలో మూడో కూటముల జోక్యాన సహించరాదని అన్నారు.

## నల్గొండ జిల్లాబోర్డు రోడ్ల అభివృద్ధి

(స్వ. వి.)

నల్లగొండ, డిసెం 2

జిల్లాబోర్డు ఆధ్వర్యములో గల రోడ్లను అభివృద్ధి పరచుటకు గాను రాష్ట్ర ప్రభుత్వం నల్లగొండ జిల్లా పరిషత్తుకు 55వేల రూపాయలనుగ్రాంటుగా యిచ్చినది. జిల్లా పరిషత్తు ఆర్థిక స్థాయీ సంఘం జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ జి. యస్. రెడ్డి అధ్యర్యములో సమావేశమయి యీ దిగువ నుదాహరించిన రోడ్లఅభివృద్ధిపరచుటకయి తీర్మానించినది. 1. నారాయణపురంనుంచి గుడ్డి మల్కాపూర్, 2. కట్టంగూర్ నుంచి నల్గొండ, 3. దేవరకొండనుండి ముదిగొండ, 4. మునగాల నుండి గణపారం.

### కమ్యూనిటీ రేడియో సెట్లు

నల్లగొండ రేడియో సూపర్‌వైజర్ శ్రీ సూర్యనారాయణ ఈ విధంగా తెల్పుచున్నారు:

కేంద్ర ప్రభుత్వంచే ఆమోదింపబడినకమ్యూనిటీ రేడియోలు తక్కువ వెలకు అండర్ సెంట్రల్ సబ్సిడీ సిస్టమ్ రాష్ట్రప్రభుత్వంద్వారాపంచాయతీలకు ఇతర ప్రజాసంస్థలకు సప్లయి చేయబడుచున్నవి. రేడియో స్పీకరు హార్న్ వగైరాలకు కట్టవలసిన సొమ్ము 175 రూపాయలు ప్రతి సంవత్సరం నిర్వహణ ఛార్జీలు నూరు రూపాయలు.

ఈ నిర్వహణ ఛార్జీలు ఈ డిపార్టుమెంటుచే సప్లయి చేయబడు బ్యాటరీలు, రిధెయిర్సు, పోస్టల్ లైసెన్సు వగైరాల నిమిత్తం ప్రతిసంవత్సరము అడ్వాన్సుగా కట్టవలెను. నల్లగొండ జిల్లాలో రేడియోలు కావలసినవారు పైన్నవివరించిన ప్రకారం 275/00 (1751-- 100.) రూపాయలు "XLVI. O మిస్ లేనియస్ కంటిన్జెంట్ బ్యూవన్ టు స్టేట్ బ్రాడ్ కాస్టింగ్ ఆంధ్రప్రదేశ్ అనే అకౌంటుకు ప్రభుత్వ ఖజానాలో మొదట జమకట్టి అసలు చలానాను, జతపర్చి, రేడియో దరఖాస్తు చేయవలెను.

## అగ్ని ప్రమాదంలో వృద్ధస్త్రీ మృతి

హైద్రాబాద్, డిసెంబర్ 2

నల్లోపల్లె మహాలక్ష్మి అనే ఒక వృద్ధస్త్రీ దక్షిణ విశాఖలోని గురుణపాలెం గ్రామంలో బుధవారం సాయింత్రము జరిగిన అగ్నిప్రమాదం సందర్భంగా చనిపోయింది. సుమారు 50 యిండ్లు కాలిపోయినవి. దాదాపు 5 వేల రూపాయల నష్టం సంభవించినట్లు అంచనా వేయబడింది.

## సర్వశాస్త్రాలకు మూలం భగవద్గీత

### వరంగల్‌లో హోంమంత్రి ప్రసంగం

(మా. వి)

వరంగల్, డిసెంబర్ 2

సర్వశాస్త్రాలకుమూలం భగవద్గీత. పిల్లలలో గీతా ప్రచారం గీతాభ్యాసం చేయిస్తున్నందువల్ల సమాజంలో కలుషిత వాతావరణంపోయిమంచివాతావరణం ఏర్పడి ఒక విధమైన క్రమశిక్షణను కలుగచేస్తుందని రాష్ట్రహోంశాఖా మంత్రి శ్రీయం. నరసింగరావు గారు నిన్న శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఈమధ్య వివిధపోటీలలో నెగ్గిన విజేతలకు బహుమతుల నిస్తూ అన్నారు.

ఈసమావేశానికి రాష్ట్రశాసన సభ్యులు శ్రీ టి. హయగ్రీవాచారి మరియు శ్రీయుతులు టి. యల్. యన్. ఆచార్య బి. ఎ. ఎల్. ఎల్. బి హరి రాధా కృష్ణమూర్తి, విశ్వనాథ వెంకటేశ్వర్లు, చిలుకమర్రి రామానుజాచార్యులు, వై. కె. శాస్త్రి, పర్చారంగారావు అడ్వొకేట్, కె. లక్ష్మీనారాయణ బి. ఎ. ఎల్. ఎల్. బి. దండా వంశుల వెంకటేశ్వరశర్మ మరియు వర్తక ప్రముఖులు, కొప్పు బ్రహ్మానందం పులుమాటి శంకర్లింగం, దేవరకొండచంద్రమౌళి, రేచర్ల వెంకటనర్సయ్య. నీలా శ్రీరంగం, మల్లూరి గోవర్ధనం, మారం నాగభూషణం, మొదలగు ప్రముఖులు మరియు స్త్రీలు దాదాపు వెయ్యిమంది ప్రశాంతంగా కూర్చొని మంత్రిగారి ఉపన్యాసాన్ని విన్నారు.

స్థానిక గీతాప్రచారక పరిషత్ పక్షాన ప్రతిసంవత్సరం ఈఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా జరుపబడుతాయి. ఈఉత్సవాలు విజయవంతం కావటానికి, భగవద్గీతా ప్రచారం విరివిగా వ్యాప్తికావటానికి సంవత్సరాల నుండి నిర్విరామకృషి సల్పుచున్న శ్రీమాన్ ముడుంబ రామానుజాచార్యులుగారు వారికిఅన్నిరంగాలలో సహకరిస్తూ ఆర్థిక కొరత రాకుండా ఆదుకొంటున్న వర్తక ప్రముఖులు శ్రీవజనపల్లి నర్సయ్య శ్రీయాదానారాయణ, వజనపల్లి పద్మయ్య, కుక్కడపు లక్ష్మీనారాయణ, మంచాల వీరన్న, చకిలం దామోదర్ మొదలగువారి కృషి కొనియాడదగినది.

మంత్రి తమ ప్రసంగంలో ఇంకా ఈలా అన్నారు. నేనుఇక్కడికి వచ్చానంటే భగవద్గీతపై బ్రహ్మాండమైన ఉపన్యాసం చెప్తాననికాదు. ఇక్కడ వుండే "మంచిని" దొంగలించుక పోదామని వచ్చాను. ఎన్నెన్నో విషయాలు తెల్సుకోవటం జరిగింది. పరిపాలనాయంత్రాంగంలో సమతమయ్యే నేను ఈనాడు పెద్దల సాంగత్యంవల్ల పునీతుణ్ణి అయ్యాను.

మన పౌరాణికతిహాసాలను ఒక్కసారి సింహావలోకనం చేస్తే ఆనాటికి, ఈనాటికి మానవజాతిలోగల మార్పు కన్పడుతుంది. ప్రతి ఇంటిలో ప్రతి పాపకి ఉగ్గుపాలతో భారత, రామాయణ, భగవద్గీతా గ్రంథాలలోని నీతి బోధించబడేది. కాని అది నేడు కానరాదు. ఇప్పుడు ఇక్కడ చిన్నపిల్లలు మొదలుకొని పెద్దవారివరకు భగవద్గీతా పరీక్షల్లో పాల్గొనటంచూస్తే చాల ఆనందమౌతున్నది. వెనుకటి చరిత్ర గుర్తుకొస్తున్నది.

మన కర్తవ్యం ఏమిటి? దీన్నే శ్రీమద్భగవద్గీత బోధించింది. నీవు కేవలం కర్మకు అర్హుడవు మాత్రమే కాని ఫలితం మాత్రం ఆశించకు అని గీతాచార్యుడు ఉద్బోధించాడు. నేటి ఈప్రజాస్వామ్యంలో కర్తవ్యాలను, కర్మలను నిర్వర్తించి హక్కులకోసం పోరాడుతున్నాము. ఒకరికి వ్యతిరేకముగా మరొకరు రాద్ధాంత సిద్ధాంతాలు చేస్తున్నారు. ఇదంతా దేనికో? భగవదర్పితంగా అన్ని పనులనుచేస్తూండటమే మనవిధి అన్నారు శ్రీనరసింగరావుగారు.

ఈక్రింది పోటీలలో నెగ్గినవారికి బహుమతులు ఇవ్వబడినవి.

భాగవత పఠనంలో: ఎం. సుదర్శన్ మొదటిబహుమతి. పి. వెంకటేశ్వర్లు రెండవ బహుమతి, యం. నరసింహరంగాచారి మూడవ బహుమతి. మాలలు కూర్చే పోటీలో: శ్రీమతి యాదాచారిలక్ష్మమ్మ 1 (రెండి పతకం) బహుమతి. రెండవ బహుమతి జనపల్లి సరోజ, మూడవ బహుమతి గుమడవెల్లి విరలక్ష్మి. లక్ష్మీఅష్టోత్తర శతం: శ్రీమతి వేముల భారతి మొదటి బహుమతి, మంచాల శకుంతల రెండవ బహుమతి. ఆండాళు (8సం.) మూడవ బహుమతి. భగవద్గీతా: శ్రీమతి వేముల భారతికి మొదటి బహుమతి, వెంకటేశ్వర్లు రెండవ బహుమతి, మంచాల శకుంతల మూడవబహుమతి. 18 అధ్యాయాలు భగవద్గీత: మంచాల శకుంతలకు మొదటి బహుమతి బంగారు పతకం, ఉప్పల జీవన మాల (8.సం) రెండవపతకంపై బంగారు నీరుపోసిన పతకం రెండవ బహుమతి, చకిలం భరణి (8.సం) రెండి పతకం మూడవ బహుమతి.

## ఖాండ్సారీ చక్కెర ఉత్పత్తి

న్యూఢిల్లీ, డిసెం 2

సల్ఫిటేషన్ యంత్రాగారం సహాయంతో ఖాండ్సారీ చక్కెరను ఉత్పత్తిచేసే సంస్థలకు శాంపాందు లేపీపథకం 1960 డిసెంబర్ 1 నుంచి విస్తృతం చేయబడిందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖలో ఆదాయపు శాఖ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

మొదట్లో యీ పథకం 1960 మార్చి 1వ తేదీన, సల్ఫిటేషను యంత్రాగారాన్ని ఉపయోగించని ఖాండ్సారీ చక్కెర ఉత్పత్తి సంలకు స్థపరిచేశపెట్టబడింది. సల్ఫిటేషను యంత్రాగారాన్ని ఉపయోగించే సంస్థల వద్దనుంచి వచ్చిన అభ్యర్థనలనుపురస్కరించుకొని వారికి సహాయ పడేందుకు గాను ఈ పథకం ఆ సంస్థలకు కూడా విస్తృతం చేయబడింది.

### సీసం తుత్తినాగం ఖనిజాల ఉత్పత్తి

భారతీయ గనుల సంస్థకు అందిన సమాచారం ప్రకారం, 1960 జనవరి సెప్టెంబర్ మధ్యకాలంలో దేశంలో 115,000 మెట్రిక్ టన్నుల సీసం తుత్తినాగం ఖనిజాలు ఉత్పత్తి అయినాయి. నిరుడు ఇదే కాలంలో 121 వందల మెట్రిక్ టన్నుల సీసం తుత్తినాగంఖనిజాలు ఉత్పత్తిఅయినాయి.

ఈ ఉత్పత్తి అంతా రాజస్థాన్ రాష్ట్రం ఉదయపూర్ జిల్లా జవార్ గనులలో జరిగినట్లు తెలుస్తున్నది. 1959 జనవరి సెప్టెంబరు మధ్యకాలములో 302 మెట్రిక్ టన్నుల సీసపులోహం ఉత్పత్తికాగా 1960 జనవరి సెప్టెంబరు మధ్యకాలంలో 2,641 మెట్రిక్ టన్నుల సీసపులోహం ఉత్పత్తి అయింది.

## అఖిలభారత చేతిపనుల సప్తాహము

హైద్రాబాద్, డిసెంబర్ 2

ఆరవ అఖిలభారత చేతిపనుల సప్తాహము, ప్రదర్శన డిసెంబర్ 5న సాయంత్రం 5న్నర గంటలకు ప్రభుత్వ చేతిపనుల, గృహపరిశ్రమల ఎంపోరియంలో చిన్నతరహా, గృహపరిశ్రమల మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజిచే ప్రారంభింపబడును.

చేతిపనుల సంఖ్య, ఉత్పత్తియందు దేశమంతటలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే ప్రథమస్థాన మాక్రమించవచ్చు. చేతిపనుల అభివృద్ధిచేయుటకై రాష్ట్ర ప్రభుత్వకృషిప్రశంసనీయంగా యుంది. ముఖ్యమైన చేతిపనులన్నిటిని సహకార పద్ధతిలో నిర్వహించుటకు ప్రభుత్వం కృషి చేసినది.

## బొంబాయి నగరంలో భిక్షుక సమస్య

బొంబాయి, డిసెంబరు 2

బొంబాయి నగరంలో 15 వేల మంది భిక్షుకులున్నారని అంచనా. వారికి ఏటా బొంబాయి ప్రజలు రు. 87 లక్షలు దానం చేస్తారు.

భిక్షుక చట్టం నలహా కమిటీ ఏర్పరచిన విద్వద్ గోష్ఠి చైర్‌మన్ జె. సి. జైన్ ఒక ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఈ అంశాన్ని తెలిపారు. భిక్షుకులలో 40 శాతం వరకు వికలాంగులు కారని గూడా వీరు సూచించారు.

## ఆబిడ్స్‌వద్ద మరో టెలిగ్రాఫ్ ఆఫీసు

హైద్రాబాద్, డిసెం 2

ఆంధ్ర సర్కిల్ పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ జె. ఆర్. సేన్ గుప్త నగరంలో మూడవ డిపార్టుమెంటల్ టెలిగ్రాఫ్ ఆఫీసుకు ప్రారంభోత్సవం చేశారు.

నూతన టెలిగ్రాఫ్ ఆఫీసు ఆబిడ్స్‌లో ఉంది. అది ఉదయం 8 నుండి రాత్రి 9 వరకూ ఉంటుంది. ఆదివారాలు, సెలవు రోజులలో మాత్రం ఉదయం 8 నుండి 10 సాయంత్రం 4 నుండి 6 వరకూ ఉంటుంది. ఈ కార్యాలయం ప్రస్తుతానికి టెలివరీతో నిమిత్తం లేని ట్రాన్స్‌మిటింగ్ ఆఫీసుగా ఉంటుంది.

దీనికి హైద్రాబాద్ డిపార్టుమెంటల్ టెలిగ్రాఫ్ ఆఫీసుతో టెలిప్రింటర్ సంబంధం ఉంటుంది.

ఇది హైద్రాబాద్ ప్రజల సేవకు నెలకొల్ప బడిందని శ్రీ సేన్ గుప్త యీ సందర్భంలో ప్రసంగిస్తూ అన్నారు.

### ప్రయివేటు మోటార్ అపరేటర్ల అఖిలభారత సభలు

హైద్రాబాద్, డిసెం 2

అఖిల భారత మోటార్ యూనియన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈ నెల 15,16,17 తేదీలందు ఇందోర్‌లో 12 వ అఖిలభారత ప్రయివేట్ మోటార్ అపరేటర్ల 12 వ మహాసభ జరుగుతుంది.

పార్లమెంటు ప్రశ్నోత్తరాలు:-

# గుడిసెలలో నివసించే వారికి చవుక ఇండ్లు

న్యూఢిల్లీ, డిసెం 2

మురికి పేటలలో నివసించే వారికి అన్ని హంగులూగల ఇండ్ల స్థలాలు కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు ఆర్థిక సహాయం మంజూరు చేసేందుకు భారత ప్రభుత్వం రూపొందించిన మురికి పేటల నిర్మూలన పథకం క్రింద అవకాశం వుందనీ, స్వయం సహాయ ప్రాతిపదికపై, నిర్ణీతపద్ధతిలో వసతులను నిర్మించే బాధ్యతవారి దేననీ కేంద్రనిర్మాణ, గృహనిర్మాణ సరఫరా శాఖ మంత్రి, శ్రీ కె. సి. రెడ్డి లోక్ సభలో శ్రీ ఎమ్. ఆర్. కృష్ణ అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానం చెప్పాడు.

### చిన్న తరహా పరిశ్రమలకు ముడిసరుకు

ప్రాధాన్య ప్రాతిపదికపై కేటాయింపు చేసిన దేశవాళీ ఉక్కులో యూడోవంతును పారిశ్రామిక వాడలలోను వెలుపలాఉన్న చిన్నతరహాపరిశ్రమలకు వెంటనే పంపకం చేయడానికి ఇనుము ఉక్కు కంట్రోలరుతో సంప్రదించి ఏర్పాట్లు చేయించడం జరుగుతున్నదని, పరిశ్రమల మంత్రి శ్రీ మనుభాయ్‌షా లోక్ సభలో కుమారి వేదకుమారి ప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు.

లఘు పరిశ్రమలకు పంపకం నిమిత్తం రూపాయి చెల్లింపు ప్రాంతాల నుండి 1961 జూన్ లోగా 50,000 టన్నుల ఉక్కును దిగుమతి చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయని కూడా శ్రీ షా వివరించారు

విదేశీద్రవ్యం కటకటవల్ల, ఎగుమతి చేసిన పరుకులను చిన్న తరహా పరిశ్రమలకు కోరినంతగా సరఫరా చేయడానికి సాధ్యం అవడం లేదనీ, ముఖ్యంగా కొన్ని ప్రత్యేక రకాల ఉక్కు కొరతగా ఉంటోందనీ, మంత్రి చెప్పారు. ఇతర ముడి సరుకులకు సంబంధించినంత వరకు దిగుమతి కంట్రోలు అధికారులు చిన్న తరహా పరిశ్రమల అవసరాలను సామాన్యంగా వీలైనంత వరకు తీరుస్తూనే ఉన్నారని చెప్పారు.

### ప్రభుత్వ వాణిజ్య కార్పొరేషను ద్వారా పైర్ల దిగుమతి

ప్రభుత్వ వాణిజ్య కార్పొరేషను ద్వారా సుమారు 1.2లక్షలపైర్‌లను దిగుమతి చేయడానికి ఏర్పాట్లు జరిగాయని, పరిశ్రమల మంత్రి శ్రీ మనుభాయ్‌షా లోక్‌సభలో వెల్లడించారు. ఇందులో 50,000 పైర్లకు ఐదివరకే ఆర్డర్లు ఇవ్వడం జరిగిందని చెప్పారు.

పెద్దరకం పైర్లలో దొంగ వ్యాపారం విషయమై శ్రీ ఖడిల్కర్ అడిగిన ఒక అల్పవ్యవధి ప్రశ్నకు జవాబిస్తూ, వీటి ఉత్పత్తిని పెంచడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకున్నదన్నారు. స్వదేశంలో ఉత్పత్తి 1956లో 6 4 లక్షల పైర్లనుంచి 1959 లో 11.83 లక్షల పైర్లకు 1960లో సుమారు 14 లక్షల పైర్లకు పెరిగిందని, చెప్పారు. అంటే ఇటీవలి సంవత్సరాలలోస్వదేశంలోపైర్ల ఉత్పత్తి రెండింతలు అయింది.

ఇక దేశంలో పైర్ల ఉత్పత్తి సామర్థ్యం సాలీనా 10.4 లక్షల నుండి 29 4 లక్షలకు పెరిగిందనీ, ఉత్పత్తి 1961, 1962, 1963 సంవత్సరాలలో వరుగా 1.5 లక్షలు, 2.5 లక్షలు, 3 లక్షలు పెరుగుతుందనీ, ఉత్పత్తి సామర్థ్యాన్ని మరో 14.4 లక్షల పైర్ల మేరకు పెంచే విషయం ఆలోచనలో ఉందనీ, చెప్పారు.

స్వదేశీ ఉత్పత్తిదారుల సహకారంతో పైర్ల వ్యాపారంలో దురాచారాలను అరికట్టడానికి కృషి జరుగుతుందనికూడా మంత్రి వివరించారు.

## మన దేశంలో చేతివృత్తుల ప్రాధాన్యం

### మంత్రి కొండా లక్ష్మణ్ వివరణ

హైద్రాబాదు, డిసెం 2

లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ డిసెంబర్ 5 నుండి ఇక్కడ జరుగనున్న ఆరవ అఖిలభారత చేతివృత్తుల వారోత్సవ సందర్భంగా ఒక సంద

# భవిష్యత్తుకు బాటలు వేసిన శ్రీ గురజాడ

## వారి ఆశయాలను ఆచరణలో చూపాలని నగర సభలో ప్రసంగాలు

హైదరాబాద్, డిసెంబర్ 2

"శ్రీగురజాడ అప్పారావు గారు శాంత స్వభావం, ఏకాగ్రత కలవారు. వారు రచనచేస్తున్న సమయములో మనమరాళ్ళువచ్చి ఒకరిమీద ఒకరు నేరాలు చెప్పుకుంటుంటే వారితో మాట్లాడుతూనే తమరచన సాగించేవారు. ఎంతో మంది వారితో మాట్లాడటానికి వచ్చేవారు. వారికి సమాధానాలు చెబుతూనే వ్రాసుకుంటూ ఉండేవారు. శ్రీ ఆనంద గజపతిరాజావారి దగ్గర ఉండగానే శ్రీగురజాడ కన్యాశుల్కం రచన ప్రారంభించారు. రాజాగారు పదినిమిషాలకోసారి పిలిపిస్తుండేవారు. వారి దగ్గరకువెళ్ళి మాట్లాడివచ్చి రచన చేస్తుండేవారు. దీనినిబట్టి అప్పారావుగారు ఎంత శాంత స్వభావులో ఎంత ఏకాగ్రత కలవారో మనకుతెలుస్తుంది. శ్రీ అప్పారావుగారూ, మా నాన్నగారు రామమూర్తిగారు ఒక ఒప్పందం చేసుకున్నారు. వ్యావహారిక భాషా ఉద్యమాన్ని మా నాన్నగారు చూసుకోడం, నవ్యకవిత్వం విషయం శ్రీఅప్పారావుగారు చూసుకోడంఇది వారి ఒప్పందం" అని ఇటీవల ఆంధ్రయువతీ మండలిలో జరిగిన గురజాడ జయంత్యుత్సవ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ శ్రీగిడుగు సీతాపతి గారన్నారు.

ఈ జయంత్యుత్సవాన్ని నిర్వహించింది అభ్యుదయ కళాసమితి.

శ్రీ సీతాపతిగారు మాట్లాడుతూ ఇంకా ఇలా అన్నారు:

"కన్యాశుల్కంప్రథమ ముద్రణలో కంటే ద్వితీయ ముద్రణలో మధురవాణి పాత్రను ఎక్కువగా పోషించారు. అలా పెంచడానికి కారణమేమని నేను అడిగితే మధురవాణి ఒక్క వేశ్య మాత్రమేగారు ఉత్తమురాలుకూడా అని చూపించ డానికి అలా పెంచవలసి వచ్చిందన్నారు. నేనుకన్యాశుల్కాన్నివిమర్శిస్తున్నట్టు మా నాన్నగారు చెబితే "మన పిల్లలు మనరచనలను విమర్శించడమా, మనలోపాలను మన పిల్లలు కనిపెట్టడం, రావుగారి నవ్య కవితాదర్శానికి సేవ మన తత్వాలను అర్థంచేసుకోడం భవిష్యత్ తరాలకు ఎంతో మంచిది" అని అప్పారావుగారంటూ నాసందేహాలను తీర్చారు. శ్రీఅప్పారావుగారుపదేండ్లు మాత్రమే సాహిత్య సేవచేసినా, కొద్ది పుస్తకాలే ప్రచురించినా శాశ్వత కీర్తి పొందిన మహాకవులు."

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య గారు ప్రసంగిస్తూ "ఆనాడు జాతీయోద్యమం, సంస్కరణోద్యమం దేశంలో ఉండేవి. ఇది నీ జాతి. ఇది నీదేశం అని ప్రబోధించాల్సిన తరుణం అది. ఆరోజులలో శ్రీఅప్పారావు భవిష్యత్తుకు బాటలువేస్తే శ్రీరాయప్రోలు వారు పాత కథల్ని క్రొత్తగాచెప్పి ఉర్రూత లూగించారు. గురజాడ వారికి ఎక్కువ ప్రాచుర్యం లభించింది కాంగ్రెసు అధికారంలోకి వచ్చిన తర్వాతనే అని చెప్పాలి. ఆరోజుల్లో ఆశ్మీ పద్యాల నాటకాలే, పద్యాలకు మోజుపడి గంటల తరబడి ప్రేక్షకులు నాటకాలు చూసేవారు. అటువంటి సమయంలో శ్రీఅప్పారావుగారు పాత క్రొత్త కలయికలతో కన్యాశుల్కం తెలుగు నుడికారంతో రచించారు. తెలుగు నుడికారంతో వ్రాసిన మొదటి నాటకం కన్యాశుల్కమేనని నా అభిప్రాయం. చనిపోయిన వారిని గురించి గోరంతలు కొండంతలుగా మాట్లాడటంకంటే వారి ఆశయాలను, ఆదర్శాలను మనం ఆచరణలో చూపడం ధర్మం. వారు వదలిపెట్టిపోయిన వాటిని మనం చేపట్టి నిర్విర్తించినవాడే వారికి మనం శాంతి చేకూర్చిన వాళ్లం అవుతాము. తెలుగు నాట ముఖ్యంగా గ్రామాలలో మారుమూలనున్న అచ్చంపు తెనుగుపదాలను సేకరించి ఆంధ్రభాషను పరిపుష్టం చేయాలి. దక్షనరీలో ఇంగ్లీషుకు వ్రాసిన తెలుగు పదాలు తెలుగు భాష అనుకొని తృప్తిపడటం తగదు. తెలుగులోని మారు మూలపదాలన్నీ దక్షనరీలోనికి రావాలి. ఈకృషిద్వారా గిడుగు రామమూర్తి పంతులుగారి వ్యావహారిక భాషా వాదానికి అప్పారావుగారి నవ్య కవితాదర్శానికి సేవ చేసినవారం అవుతాము అన్నారు.

ఆరుద్ర రానందున వారు వ్రాసి పంపిన వ్యాసం సభలో చదవబడింది. "అప్పారావుగారు కవికాదు-నాటక రచయిత అనే వాదం ఒకటి కొందరు విమర్శకులు లేవదీశారు. ఆవిధంగా చూసినా శ్రీగురజాడ మహాకవే. కావ్యాంతేషు నాటకం అన్నారు లాక్షణికులు. శ్రీఅప్పారావుగారు విశాల దృష్టికలవారు. "సమస్తాః సుఖినోభవంతు" అని మనవేదవాక్కు. ఆదృక్పథంతోనే అప్పారావుగారు "దేశమును ప్రేమించుమన్నా" అన్న గీతం వ్రాశారు అన్ని భాషల్లోను కొన్ని గీతాలను జాతీయ గీతాలుగా చెబుతున్నారుగాని సరైన జాతీయ గీతం ఒక్క అప్పారావుగారిదేననిచెప్పవచ్చు. మిగతా గీతాలలో మాతృభూమినిగురించి ఉన్నాయి. మాతృభూమిని గూర్చి చెప్పడం విజాతీయమైంది. ఋతినాథా అని భూపతి అని పూర్వ కవులు రాజులను సంబోధించేవారు. అంటే భూమిని పాలించేది రాజు కాబట్టి భూమికి భర్త రాజు అని వారిభావం. "భారత మాత" ఆంధ్రమాత అని అంటున్నాము. అయితే భారత దేశంలోంచి విడిపోయిన పాకిస్తాన్‌ను ఏమాత అనాలి" అన్నారు శ్రీఅబ్బూరి రామకృష్ణారావుగారు. వచ్చే జయంత్యుత్సవం నాటికైనా ఈ కళాసమితి వారు కన్యాశుల్కం పూర్తిగా ప్రదర్శిస్తే బాగుంటుందన్నారు.

శ్రీప్రసాద్ తాము గురజాడమీద వ్రాసుకొచ్చిన వ్యాసాన్ని చదివి వినిపించారు.

అభ్యుదయ కళాసమితి నిర్వహించిన సాహిత్య పోటీలలో గెలిచిన వారికి వ్యవసాయ, కార్మిక శాఖా మాత్యులు శ్రీనూకల రామచంద్రారెడ్డి బహుమతులు పంచారు.

— —

## ముగ్గురి ఉరితీత

హైదరాబాద్, డిసెం 2

కర్నూలు జిల్లా, నందికొట్కూరు తాలూకా, రేగడి గూడూరు వాస్తవ్యుడైన నందిరెడ్డిగారి శేషారెడ్డికి, కర్నూలుజిల్లా, నీర్వేలు తాలూకా, చిన్నకమలూరు కాపురస్థులైన దేశం గోవిందరెడ్డి, దేశం నారాయణరెడ్డికి హత్యానేరానికిగాను ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు ఉరి శిక్ష విధించింది. ఈ ముగ్గురు నిందితులను సికింద్రాబాదు సెంట్రల్ జైలులో నవంబర్ 17 వ తేదీన ఉరితీశారు.


వనస్పతికి

# రంగు ఎందుకు?

కొందరు వనస్పతికి రంగుపేయాలని పట్టుపడుతున్నారు. ఎందుకంటె, అలా రంగువేస్తే దానిని నేతిలో కల్తీచేస్తే మంచిదిగా తెలుస్తుందని వారి అభిప్రాయము.

కాని వనస్పతిలో వాడుటకు సరియైన రంగు పదార్థము ఇంకా ఏదీ లేదు. వనస్పతిలో 5% నువ్వుల నూనె ఉంది కనుక, దానిని నేతిలో 5% అంత తక్కువ పరిమాణములో కల్తీచేసినా ఒక సులభమైన రసాయనిక పరీక్ష ద్వారా తెలుసుకొనవచ్చును.

### వనస్పతి వాడుకదార్లకు రక్షణ

వనస్పతికి రంగుపేయాలనుట నేతి వాడుకదార్ల మంచికే అయినా, రంగు పదార్థము లక్షలాది వనస్పతి వాడుకదార్ల ఆరోగ్యమునకు హాని కలిగించేదిగా ఉండకుండా చూడడము ఎంతో ముఖ్యము. చేయమానిన ఏ రంగు పదార్థమైనా 1951 నుండి భారతప్రభుత్వము నియమించిన "ఫుడ్ అడల్టరేషన్ కమిటీ" ఉండాలన్న కనీసపు గుణములకు అనుగుణ్యముగా ఉండాలి. అందులో ముఖ్యమైనవి కొన్ని క్రింద పేర్కొనబడ్డాయి:

1. "రంగు వనస్పతిలో సులభముగా కరిగిపోయేదై ఉండాలి.
2. "రంగువేసిన తరువాత వనస్పతి కంటికి ఇంపుగా కనపడాలి.
3. "రంగు పక్కాదై రసాయనిక లేక భౌతిక పద్ధతుల ద్వారా తేలికగా తీసివేయలేనిదై ఉండాలి.
4. "రంగు వేడిని తట్టుకోగలిగేలా ఉండాలి. ఆహార పదార్థములు మరిగే ఉష్ణోగ్రతలో (200°C వరకు) చెడిపోకూడదు.
5. "దాం ఏళ్లు ఆహారములో వాడినా రంగు ఆరోగ్యమునకు హాని కలిగించకూడదు మరియు ఏ చెడ్డ పరిణామములకు దారితీయకూడదు."

ఈ నిర్బంధములన్నిటికి సరిపోయే రంగు పదార్థము తెలిసి ఉన్నది ఏదీ లేదు. కొన్ని రంగు పదార్థములు వనస్పతిలో సులభముగా కరగవు, మరికొన్నిటిని సులభముగా తీసివేయవచ్చును. పక్కా అయిన సింథెటిక్ రంగులు ఆరోగ్యమునకు హాని కలిగిస్తాయి లేక కేన్సర్ రోగమును తెస్తాయి. కనుక వనస్పతికి రంగు వేయుటకు అనువైన రంగును కనుగొనుట యింకనరకు సాధ్యపడలేదు.

ఆహార పదార్థములకు రంగులను కలుపుట విషయమై ప్రపంచములోని శాస్త్రజ్ఞులందరూ విముఖులుగానే ఉన్నారు. ఎందుకంటె, హానిచేయవని చాల కాలము వరకు అనుకొన్న కొన్ని రంగులు కూడ కేన్సర్ కలిగించేవని తరువాత కనుగొన్నారు. పురోగమిస్తున్న అన్ని దేశములూ ఆహార పదార్థములో వాడకమునకు అనుమతిచేసే రంగుల సంఖ్య తగ్గిస్తూనే వచ్చేయి.

### నేతి కల్తీ సమస్య

వనస్పతిలో రంగు కలపడము మాత్రముతోనే నేతిని కల్తీ చేయడము తగ్గుతుందనుకోవడము పొరపాటే అవుతుంది. ఎందుకంటె, నేతిలో కల్తీచేయుటకు ముడి నూనెలు, శుద్ధి చేయబడిన నూనెలు, క్రొవ్వువంటి పదార్థములు ఎన్నో సులభముగా లభిస్తూనే ఉన్నాయి.

ఆహార పదార్థములలో కల్తీల దేశవ్యాపకమైన సమస్య యొక్క ఒక అంశము మాత్రమే నేతి కల్తీ. 1954 సంవత్సరపు ప్రివెన్షన్ ఆఫ్ ఫుడ్ అడల్టరేషన్ అక్టు మరియు ఆ అక్టుక్రింద ఉన్న నిబంధనలు ఆహార పదార్థముల కల్తీ అవుచేయుటకు చేయబడినవి. ఈ చట్టమును ఎక్కువ పటుత్వముగా మరియు విరివిగా అమలు జరుపుటనుబట్టి ఆహార పదార్థముల కల్తీ మరీ ముఖ్యముగా నేతిలో కల్తీ బాగా తగ్గుతుంది. ఇంకా, వనస్పతివలె నేతిని కూడ సీలు చేసిన డబ్బాలలో అమ్మాలని నిర్బంధము చేస్తే, నేతిలో కల్తీచేయడము యింకా తగ్గుతుంది.

### వనస్పతి వాడుకదార్లకు హామీ

నేతిలో కల్తీచేయడమునకు వనస్పతిని దుర్వినియోగపరచడమునకు వనస్పతిని తయారుచేయువాడు గర్జిస్తున్నా, వనస్పతిలో ఏమేనా మార్పు తీసుకువస్తే అది వనస్పతి వాడుకదార్లకు లాభదాయకముగానే ఉండాలని కూడ దృఢముగా భావిస్తున్నారు.

ఈరోగ, వనస్పతి ఎప్పటివలె యికముందు కూడ మార్పు కుదుపుగానూ, పోషకమైనదిగానూ ఉండేలా చేయబడుతుందని వనస్పతి వాడుకదార్లకు వనస్పతిని తయారుచేయువారు హామీ యిస్తున్నారు.

ఎక్కువ వివరములకు యీ అడ్రసుకు వ్రాయండి:

ది వనస్పతి మ్యాన్యుఫేక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా

ఇండియా హౌస్, ఫోర్ట్ స్ట్రీట్, బొంబాయి 1

JWT-VMA. 940


## ఆకాశవాణి వార్తలు

### హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఆదివారం డిసెంబర్ 4

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-40 భక్తి రంజని, 7-00 తె-వా, 7-15 "అమరవాణి"(విజయవాడనుండిరిలే), 7-30 పద్మావతి ముస్రిఫ్, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15హిం-వా, 8-30 సుబద్ధ సంగీత్, 8-45 పిల్లలకు పాటలు, 9-00 "బచ్చోంకేలియే" పిల్లలకు, 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 10-25 క్రికెట్ కామెంటరీ, 12-35 చిత్రజగత్, 1-00 రంగవల్లి 1-45 విరామ సంగీతం, 1-50 తె-వా, 2-00 ఫారీ దేశిక్ సుగమ్ సంగీత్, 2-10 ఉ-వా, 2-20 బాల వినోదం, 3-00 క్రికెట్ కామెంటరీ, 3-20 వాతావరణసూచన, ప్రసార సమాప్తి

3-35 క్రికెట్ కామెంటరీ, 5-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 "నగరవాణి" 7-00 తె-వా, 7-15 కన్నడ శ్రోతలకు, 7-30 వాపసీ -నాటిక-(ఉర్దూ), 8-00చిత్రసీమ, 8-30 ప్రభావతి ముస్రిఫ్, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీ నుండి రిలే, 9-45 షేక్ దావూద్:తబ్లా, 10-00 ప్రభావతి ముస్రిఫ్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

### హయిదరాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ. వలె, 8-45 వి.ఆర్. ధనం, 9-30 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 10-25 హైద్రాబాద్ ఎ వలె, 12-35 హైదరాబాదు ఎ వలె, 2-10 శాస్త్రీయ సంగీతం, 2-20 హైద్రాబాద్ ఎ వలె, 3-20 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-35 హైద్రాబాద్ ఎ వలె 5-15 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె.వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 వి ఆర్. ధనం, 8-00 హైదరాబాద్ ఎ వలె, 9-15 ప్రసంగము, 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

### విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-40భక్తి రంజని, 7-00 తె-వా, 7-15 అమరవాణి, 7-30 త్యాగరాజ కృతి సమామ్నాయము: ఎమ్. బాలమురళీకృష్ణ, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30పాలెల్లి, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 రేవతి రత్నస్వామి, 1-00 సుగమ్ సంగీత్, 1-30 లలిత సంగీతం, 1-50 తె.వా, 2-00 ప్రసార సమాప్తి.

8-00 మహారుద్రీయం వాటిక రచన: కన్నస్వామి, 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 డాక్యుమెంటరీ చిత్రాల సమీక్ష: జి. అంకదాస్, 7-40 లలిత సంగీతం: పి. విక్టర్, 8-00 షేక్ హుస్సేన్: క్లారినెట్, అన్నవరపు రామస్వామి: వయొలిన్. గ్రావ్విడి హనుమంతరావు మృదంగం, 9-00 ఆం.వా, 9-15 లలిత సంగీతం:పి.విక్టర్, 9-30 ఢిల్లీనుండిరిలే, 10-00 రేవతి రత్నస్వామి, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

## రాష్ట్రంలో కార్మిక పరిస్థితి

హైద్రాబాద్, డిసెంబర్ 2

గత సెప్టెంబరుమాసాన రాష్ట్రంలో 6 సమ్మెలు జరిగాయి. వీటిలో 1159 మంది వర్కర్లు పాల్గొన్నారు. ఇందువల్ల 1785 పని రోజులు వ్యర్థమైనాయి. మొత్తం మీద 154 ప్రమాదాలు జరగగా, అందులో ఒక్కటి మాత్రం తీవ్రమైంది. 1926 భారత కార్మిక సంఘాల చట్టం 8వ సెక్షను క్రింద నమోదు చేయడానికై ఆరు కార్మిక సంఘాలనుండి దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 880 మంది సభ్యత్వంగల ఐదు సంఘాలు మాత్రం నమోదు చేయబడినవి.

మొత్తంమీద రాష్ట్రంలో అక్కడక్కడ సమ్మెల మూలంగా తప్పితే కార్మిక పరిస్థితి ప్రశాంతంగానేఉన్నది. జరిగిన సమ్మెలలో కూడా పేర్కొనదగినవి, గుంటూరు ఫజరంగ్ గోశాల మిల్లు, కర్నూలు మునిసిపల్, గరివిడి ఫెర్రో అల్లయిస్ కార్పొరేషను పని శ్రమల సమ్మెలు.

## సర్దార్ మరుపిళ్ళచిట్టి 62 వ జన్మదినోత్సవం

విజయవాడ, డిసెంబర్ 2

సర్దార్ మరుపిళ్ళచిట్టి 62వ జన్మదినోత్సవము గత నెల 27 న విజయవాడలో జరుపబడినది.

విజయవాడ పట్టణ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ, ముమ్మిడిశెట్టి వెంకట్రామయ్య శ్రీ చిట్టి శిలావిగ్రహమువద్ద పూజ జరిపారు. తరువాత జాతీయ జండా ఆవిష్కరణ జరిపిరి. అనంతరము శ్రీ పేటబాపయ్య శ్రీ దిట్టకవి వీర రాఘవయ్య శ్రీ చెన్నుపాటి రామకోటయ్య శ్రీ చిట్టి సేవా నిరతిని దేశసేవను దక్షతను ఉగ్గడిస్తూ మాట్లాడారు. 1000 మంది బాలబాలికలకు పలకలు, పుస్తకములు, పంచిపెట్టిరి.

పండ్ల సంఘము తరపున శ్రీ నవులూరి రామస్వామిరెడ్డి అండ్ వాసిరెడ్డి పుల్లయ్యచే పిల్లలకు, పెద్దలకు మిఠాయిలు, పండ్లు పంచి పెట్టబడెను.

ఉదయము శ్రీ చిట్టి యింట వేదమంత్రోక్తముగా ఆంధ్రప్రదేశ్ పురోహితుల సంఘ అధ్యక్షులు శ్రీ నిమ్మగడ్డ వెంకట సుబ్బారావుచే ఆశీర్వచనము జరుపబడింది.

సాయంకాలము శ్రీ చిట్టి గృహములో జరిగిన అల్పాహార విందుకు వెయ్యిమంది కాంగ్రెసు కార్యకర్తలు పురప్రముఖులు హాజరయ్యారు.

అనంతరము కాంగ్రెసు ప్రముఖ నాయకులు శ్రీ పేటబాపయ్య, (ఎం. ఎల్. ఏ). అధ్యక్షతన సభ జరిగినది. కృష్ణాజిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ చెన్నుపాటి రామకోటయ్య, విజయవాడ పురపాలక సంఘ మాజీ చైర్‌మన్ డా॥ టి.వి. యస్. చలపతిరావు, పట్టణకాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ దిట్టకవి వీర రాఘవయ్య, వర్తక ప్రముఖులు శ్రీ మాజేటి రామమోహనరావు ప్రసంగించారు.

శ్రీ చిట్టి సమాధానము చెపుతూ తమ జీవిత ఘట్టాలను కొన్నిటిని వివరించి, కాంగ్రెసుద్వారా తాను ఎప్పుడూప్రజా సేవచేస్తూ వుండటమే తమ జీవిత లక్ష్యమని చెప్పి, కాంగ్రెసు సంస్థను బలపరచి దేశ సౌభాగ్యానికి తోడ్పడ వలసినదిగా అర్థించారు.

రాత్రి శ్రీ రాంపిళ్ళ సయ్యద్ అప్పలస్వామి శ్రీ చిట్టి దంపతులకు కాంగ్రెసు కార్యకర్తలకు విందు చేశారు.

రాత్రి కొత్తపేట చౌక్‌లో పాట కచేరి జరిగింది.

### కాంగ్రెసు కార్యకర్తల సమావేశం

కాంగ్రెసు కార్యకర్తల సమావేశము డి. 25-11-60 శుక్రవారము ఆరండల్ పేట కాంగ్రెసు కార్యాలయములో పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మరుపిళ్ళచిట్టి అధ్యక్షతన జరిగినది. కృష్ణాజిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ చెన్నుపాటి రామకోటయ్య కాంగ్రెసు కార్యకర్తల బాధ్యతలను గురించి మాట్లాడారు. స్వతంత్రపార్టీ యొక్క విచ్ఛిన్నకర పోకడలను తీవ్రముగా విమర్శిస్తూ కాంగ్రెసు ముసుగులోవుండి దానికి మద్దతునిస్తూ వున్న కొంతమంది వ్యక్తుల చర్యలను కాంగ్రెసు కార్యకర్తలు ఒక కన్నుచేసి చూస్తూ వుండవలసినదని కోరారు.

శ్రీ చిట్టి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వము రెండు పంచవర్షప్రణాళికల కాలములో దేశ పురోభివృద్ధి వచ్చేసిన కృషిని వివరించుతూ, కాంగ్రెసు కార్యకర్తలు క్రమశిక్షణతో పార్టీ ద్వారా ప్రజానీకానికి సేవ చెయ్యటానికి పూనుకొనవలసినదిగా కోరారు.

బార్ ఎసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కుందేరు సత్యనారాయణ ప్రస్తుత రాజకీయ పరిస్థితిని వివరించారు.

పట్టణ కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు శ్రీ యాళ్ళ సాహెబ్ వందనములతో సభ ముగిసింది.

### నూరేండ్ల తెలుగు నాటక రచన

తెలుగునాటక రచన ప్రారంభమై 27 వ తేదీకి నూరేండ్లు నిండిన సందర్భంగా విజయవాడ ఆకాశవాణి నిలయం నుంచి ప్రత్యేక కార్యక్రమాలు ప్రసారమైనాయి.

విజయవాడలో విజ్ఞానసమితి ఆధ్వర్యం క్రింద నేడు ఒక గోష్ఠి జరిగింది. శ్రీ ఎన్. వి. శేషయ్య అధ్యక్షత వహించారు. విజ్ఞానసమితి కార్యదర్శి శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రి స్వాగతం చెపుతూ తొలినాటకమయిన "మధుకరి మంజరీయం" రచయిత శ్రీకోరాడ రామచంద్రశాస్త్రి జీవిత విశేషాలు తెలియజేశారు. శ్రీ రామచంద్రశాస్త్రి బందరులో ఉపాధ్యాయ వృత్తిలో వుంటూ 1860 నవంబరు 27 న తెలుగులో కొత్త పద్ధతిలో మొదటి నాటకం వ్రాశారు.

శ్రీయుతులు పుచ్చా పూర్ణానందం. కపిల చినవెంకటరావు. కంభంపాటి రామగోపాల కృష్ణమూర్తి, పోలవరపు రామచంద్రరావు, చెరుకుపల్లి పట్టాభిరామయ్య, మహారాజశ్రీ వి.జి. కృష్ణమూర్తి ప్రభృతులు ప్రసంగించారు.

### రేటుపేయర్ల సంఘ కార్యవర్గం

విజయవాడ రేటుపేయర్ల సంఘం అధ్యక్షులుగా శ్రీ జీబు వెంకయ్య నాయుడు ఎన్నికైనారు. శ్రీ మల్లెంశ్రీరామమూర్తి శ్రీ కొడ్డపాటిసుబ్బారావుగార్లు ఉపాధ్యక్షులుగాను: శ్రీ గుంపెన హనుమంతరావు కార్యదర్శిగాను ఎన్నికైనారు.

శ్రీయుతులు అయ్యంకి వెంకటరమణయ్య, యద్దనపూడి రామబ్రహ్మం, తెన్నేటి వెంకటశేషాచలపతిరావు, మద్దాలి శివశర్మ, జంధ్యాల దక్షిణామూర్తి, కాటూరు వెంకటసుబ్బారావు, దినవహి వెంకటపతిరావు, బాన్నం వీరరాఘవయ్య, నెరెళ్ల లక్ష్మణరావు కార్యవర్గ సభ్యులు. (స్వ. వి)

## భారత - పాకిస్తాను జట్టులమధ్య మొదటి క్రికెట్ టెస్టు పోటీ

### ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం నుంచి ప్రత్యక్ష వ్యాఖ్యానం రిలే

హైద్రాబాద్, డిసెం 2

భారత - పాకిస్తాను జట్టుల మధ్య బొంబాయిలో జరిగే మొదటి క్రికెట్ టెస్టు పోటీపై ప్రత్యక్ష వ్యాఖ్యానాన్ని ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం క్రింద పేర్కొన్న సమయాలలో రిలే చేస్తుంది.

హైద్రాబాద్ ఎ. బి. లనుంచి శనివారం 3-12 60 10-25 నుంచి 12-30 వరకూ 3-00నుంచి 3-20వరకూ 3-35 నుంచి 5-15 వరకూ, ఆదివారం 4-12-60 న 10-25 నుంచి 12-30 వరకూ 3-00 నుంచి 3-20 వరకూ 3-35 నుంచి 5-15 వరకూ, మంగళవారం 6-12-60 న 10.25 నుంచి 12-30 వరకూ 2-50 నుంచి 3-20 వరకూ 4-15 నుంచి 5-15 వరకూ, బుధవారం 7-12-60 న 10-25 నుంచి 12 30 వరకూ 2-50 నుంచి 3-20 వరకూ 4-15 నుంచి 5-15 వరకూ.

— —

## రోదసీయాత్రికునికి సౌరశక్తి ద్వారా విద్యుచ్ఛక్తి

మాస్కో, డిసెంబర్ 2

రోదసీయాత్రికునికిసూర్యుడేచ వగ్గా విద్యుచ్ఛక్తిని సప్లయి చేయగలడని సోవియట్ శాస్త్రవేత్త నికొలై వార్వరోవ్ ఒక వైజ్ఞానిక పత్రికలో వ్రాశారు.

స్పుత్నిక్కులలో సౌర శక్తిపై నడిచే బేటరీలను ఫలప్రదంగా వుపయోగించడం గూర్చి తెలియజేశారాయన. ఆయనింకా ఇలా వ్రాశారు థెర్మో ఎలెక్ట్రిక్ జనరేటర్ల ద్వారాగాని సోలార్ స్టీమ్‌యంత్రాల ద్వారాగాని సూర్యుని వేడిమిని గ్రహించవచ్చును. ఒక అద్దంతో కూడిన సోలార్ స్టీమ్ యంత్రం చాలా బాగా పని చేయగలదు. 5 నుండి 6 చదరపు మీటర్ల వైశాల్యంగల అద్దంతో కూడిన ఒక యంత్రం ఒక అశ్వశక్తి విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయడానికి చాలును.

ఈవిధంగా లభించిన విద్యుచ్ఛక్తి చాల పనులకు ఉపయోగించవచ్చును. చిన్నస్పుత్నిక్‌లకైతే ఫోటో, థెర్మో ఎలెక్ట్రిక్ జనరేటర్లు చాలును. పెద్ద వాటికి ఆటమిక్, స్టీమ్ విద్యుత్ కేంద్రాలు అవసరం.

### వికారాబాద్ స్వతంత్రపార్టీ

వికారాబాద్, డిసెంబర్ 2

స్వతంత్రపార్టీ కార్యకర్తల సమావేశం న్యాయవాది శ్రీరామకృష్ణారెడ్డి యింట నవంబర్ 26 వ జరిగింది. శాంపూరు స్వతంత్రపార్టీ కన్వీనర్ శ్రీ వి. సోమప్ప అధ్యక్షత వహించారు. ఈక్రిందివారితో ఒక అడ్ హాక్ కమిటి ఏర్పడింది. అధ్యక్షుడు శ్రీరామకృష్ణారెడ్డి. ఉపాధ్యక్షులు శ్రీఖీమారావు, రోషన్ ఖాన్ సాహెబ్, కార్యదర్శి శ్రీ పి. రంగారెడ్డి, కోశాధిపతి శ్రీకల్వకుర్తి రప్పప్ప, సహాయ కోశాధిపతి శ్రీ డి. వెంటయ్య, సహాయకోశాధిపతి.మరో 8 మంది సభ్యులు కూడా అడ్ హాక్ కమిటీకి తీసుకోబడినారు.

## నగర వార్తలు

### ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం

హైద్రాబాదులోని ఉద్యోగుల ప్రభుత్వ భీమా కార్పొరేషనులో 1960 అక్టోబరు నెలలో మొత్తము 1542 మంది కార్మికులు తమపేర్లు నమోదుచేయించుకున్నారు. అస్వస్థత సౌకర్యంక్రిందరూ. 52,582.57ల మొత్తం, ప్రసూతి సౌకర్యం క్రిందరు. 6563.21ల మొత్తం కార్మికులుగా అశక్తులయినవారికి ఇచ్చే సౌకర్యం క్రిందరూ. 7929.35ల మొత్తం శాశ్వతంగా అశక్తులయినవారికి లభింపజేసేసౌకర్యంక్రిందరు.8,8.82ల మొత్తం యీ నెలలో చెల్లించారు. ఈనెలలో 500 ప్రీమియాలను గూర్చి కార్పొరేషనుకు తెలియవచ్చింది.

### లలిత కళల కళాశాల తెలుగు విద్యార్థి సమితి

ప్రభుత్వ లలిత కళల కళాశాల తెలుగు సమితి ఎన్నికలు జరిగి యీ దిగువవారు కార్యవర్గంగా ఎన్నికయ్యారు: అధ్యక్షులు: శ్రీ చలసాని ప్రసాదరావు. ఉపాధ్యక్షులు: కుసుమ కుమారి. కార్యదర్శి: శ్రీ వి. రామచంద్రరావు. సహాయ కార్యదర్శి: శ్రీ రాజన్ బాబు, కోశాధికారి: శ్రీ అట్లూరి కృష్ణబ్రహ్మం.

### సర్వేయర్ నిరాహార దీక్ష

హైద్రాబాదు, డిసెం 2

సర్వేయర్‌గా పనిచేస్తున్న ఎ. దాస్ అనే ఆయన నిన్న శ్రీకాకుళం జిల్లా ఫజల్‌బాగ్ పేటలోని సర్వే కార్యాలయం ఎదుట పే కమిటీ సిఫార్సుల ప్రకారం వేతనంలోని బకాయిల్ని చెల్లించనందుకు నిరసనగా నిరాహార దీక్షకు పూనుకొన్నారు.

— —

### జోగిపేటలో స్టేట్ బ్రాంచి శాఖ

మెదక్, డిసెంబర్ 2

మెదక్ జిల్లా కలక్టర్ టి. ఎన్. కపూర్ జోగిపేటలో స్టేట్ బ్యాంక్ శాఖకు ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రారంభోత్సవ సమావేశానికి స్పెషల్ ఆఫీసర్ సుబ్బారావు అధ్యక్షత వహించారు. జిల్లా పరిషత్ చైర్‌మన్ నరసింహారెడ్డి ఈ శాఖ స్థాపనకు బస్వమాణయ్య ఎమ్. ఎల్. ఎ. చేసిన కృషిని ప్రశంసించారు.

— —

### తాలూకా యెల్లారెడ్డి గుజ్జల్ లంబాడితండలో అగ్నిప్రమాదం

గాంధారి, డిసెంబర్ 2

నిజామాబాద్ జిల్లా యెల్లారెడ్డి తాలూకా గుజ్జల్ తండలో అగ్నిప్రమాదము జరిగి 21 లంబాడీలఇండ్లు కాలినవి 6 నెలల శిశువు మృతిపొందినది. 4వళువులు, 6 బండ్లు కూడాకాలినవి. దాదాపు 40 వేల ఆస్తి నష్టము అయినది.


శుభవార్త!

హైద్రాబాద్, సికింద్రాబాద్ నగరములలోని మా ఖాతాదారులకు తెలియజేయునదేమనగా, మా గ్వాలియర్ ఫ్యాక్టరీలో స్వచ్ఛమైన పాలు మరియు గ్లూకోజ్‌తో పరిశుభ్రముగా తయారుచేయబడినట్టి జె. బి. గ్లూకోజ్ మరియు ఇతర రకముల బిస్కట్లు వచ్చినవని తెలుపుటకు సంతసించుచున్నాము.

పరిమితమైన స్టాకు వున్నందున దయచేసి మీకు కావలసిన వాటిని వెంటనే మా హైద్రాబాద్, సికింద్రాబాద్‌లలోని ఏజంట్ల నుండి పొందండి:-

జె. బి. మంఘారామ్ & కంపెని

హైద్రాబాద్ ఏజంట్లు:- మెసర్స్: వి. మోతిరామ్ అండ్ కంపెని ఆబిడ్‌రోడ్: ఫోన్ నెం: 869.

సికింద్రాబాద్ ఏజంట్లు:- మెసర్స్: కె. మోతిరామ్ అండ్ కంపెని జనరల్ బజార్ ఫోన

## వాణిజ్య వార్తలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమిషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్-హైదరాబాదు
ఫోన్ నెం. 4412

హైదరాబాద్, నవంబర్ 2
(క్వింటల్ ధరలు)

| | |
|---|---|
| నానకరాలు | 50-30 58-80 |
| గర్కులు | 48-70 45-50 |
| పాలకుర్కులు | 49-25 51-30 |
| 24 నంబర్లు | 64 80 84 50 |
| బంగారుతీగెలు | 60-70 65-20 |
| గుజ్జలు | 52 50 54 00 |
| గొస్టెలియ్యం | 42-10 49.70 |
| కుసుమలియ్యం | |
| దొడ్డిలియ్యం | 49-20 51-10 |
| పెంపరు కొ॥ | 51-80 54-50 |
| పాంబర్లు | |
| కొత్తపాంబర్లు | 58-00 58-00 |
| మాతలు | |
| వరంగల్ పాం॥ | 67-20 73-10 |
| జన్నిగోధుమలు | 59-00 63-00 |
| కుస్కులు | 65 00 67-00 |
| కందులు పెద్దవి | 88-00 42-00 |
| కందులు చిన్నవి | 33 00 33 50 |
| మినుములు | 48-00 48-50 |
| పెసలు | 36 00 47-00 |
| శెల్లం కొ॥ | 35-00 47.00 |
| పెసర్లు కొ॥ | 40-00 44 50 |
| తెల్లజొన్నలు | 40-00 44-00 |
| పచ్చజొన్నలు | 27-00 32-00 |
| సుంఠపాయలు | 100-00 190-00 |
| పసుపు | 100.00 108-00 |
| ఉల్లిగడ్డ కొ॥ | 18-00 26-00 |
| చింతపండు కొ॥ | 45-00 90-00 |
| నల్లవులువలు | 87-00 88-00 |
| తెల్లనువ్వులు | 108-00 122-00 |
| పల్లీలు | 41-00 43 00 |
| పెద్ద కందిపప్పు | 62-52 66-09 |
| చిన్న కందిపప్పు | 53-58 56-28 |
| శెనగపప్పు | 55-87 58-28 |
| పెసరపప్పు | 58-05 60-76 |
| మినుపపప్పు | 62-52 64-30 |
| ఆముదాలు | 67-00 68-00 |
| లం॥ పిండి | 41-80 42-57 |
| ఇలాతదాని చి॥ | 72-00 74-00 |
| యెర్రనువ్వులు | 105-00 1070-0 |
| యెర్ర బొబ్బర్లు | 49-00 50-15 |
| అల్లం | 45-00 50-00 |
| ధనియాలు కొ॥ | 85-00 90-000 |
| కర్రతి గోధుమలు | 69-00 70-00 |
| లంకపప్పులు | 37-51 39-80 |
| యెర్ర గోధుమలు | 43-00 51 00 |
| పత్తింజలు | 58-72 36-62 |

ఈప్రకారము యీరోజు అయిన రలు వ్రాయించాము. గిట్టిన సరుకులు పచ్చును; తెప్పించుకో వచ్చును


శ్రేష్టమైన
చార్‌మినార్ బ్రాండ్ సుగర్ కొనండి
చూచుటకు అందముగాయుండి యెక్కువ తీపిదనము గలదు.
అధికారక
తయారు చేయువారు:
బి. కిషన్‌లాల్ ఖండసారి సుగర్ మిల్
ఆఫీసు: ఉస్మాన్‌గంజ్, హైదరాబాద్ (ఆం. ప్ర) ఫోన్: 4368.
ఫ్యాక్టరీ: మాన్ రారోడ్, నిజామాబాద్ (ఆం. ప్ర.) ఫోన్: 177.
స్టాకిస్టులు: కె. ఎస్. మహేందర్ సింగ్, ముక్తార్‌గంజ్ - హైదరాబాద్1. ఫోన్: 4628. [A.A]



నేటి రాత్రి నేటి రాత్రి
ప్రేక్షకులు వేనోళ్ళ పొగడుచున్న అసమాన గాథాచిత్రము.
మురళీ మూవీటోన్స్
చాంద్ మేరె ఆజా

భా॥ భారత్‌భూషణ్, నందా, నళినీశోంకర్, జీవన్, మారుతి.
దర్శకుడు రామ్ దర్యాని. సంగీతం చిత్రగుప్త.
ప్రభాత్- హైద్రాబాదు నేడు, రేపు 4 ఆటలు: 12-00, 3-30, 6-30, 9-30.
చిత్రా- సికింద్రాబాదు నేడు, రేపు 3 ఆటలు: 3-30, 6-30, 9-30
ప్రభాత్‌లో సోమవారము నుండి ప్రతిరోజు మ్యాటినీ.
మీ సీట్లను ముందుగా రిజర్వు చేసుకోండి.
—జనతా చిత్రా విడుదల.
(Nima)



నేటి రాత్రి నేటి రాత్రి
చూచినవారందరు పొగడుచున్నారు:
జీవితములో ఎన్నిటైనా నిర్లక్ష్యము చేయవచ్చును,
కాని యీ చిత్రమును నిర్లక్ష్యించక తప్పక చూడండి.
బనిరూప ఫిల్మ్స్ సమర్పించు:
Bani Rupa Films
MASOOM

* మాసూమ్ *
దర్శకత్వం:- సత్యన్ బోస్.
తా: అశోక్‌కుమార్, సరోజ్‌యిరాని, అజీజ్, మానియిరాని,
అనువగుప్త, మన్‌మోహన్ కృష్ణ.
దిల్‌షాద్ హైద్రాబాద్ ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30
మినర్వా సికింద్రాబాద్ ఆటలు: 3-30, 6-30, 9-30
(Nima) —డిస్ట్రిబ్యూటర్స్: రషీద్ మెహతా అండ్ కంపెనీ.



నేటి రాత్రి నేటి రాత్రి
థియేటర్లు ప్రేక్షకులచే క్రిక్కిరిసిపోవుచున్నట్టి ఇంపైన విషాదరసగాథా చిత్రము
మంజీరాఫిల్మ్స్ (ప్రైవేట్ లిమిటెడ్) సమర్పించు
* చివరకు మిగిలేది *
(తెలుగు)

తా: సావిత్రి, జాలయ్య, కాంతారావు, రమణారెడ్డి & ప్రభాకర్ రెడ్డి.
సాగర్ మనోహర్ రామా
హైద్రాబాద్. సికింద్రాబాద్ వరంగల్.
ఆటలు: 2-30, 6-00 మరియు 9-30 గం॥
సాగర్‌లో ప్రవేశ రుసుములు గమనించండి:
బాల్కనీ: రు. 3/- స్పెషల్: 2-50, రిజర్వుడ్: రు. 2/-
మొదటి తరగతి: 1-50, రెండవ తరగతి: 1-00, మూడవ తరగతి 0-50.
స్త్రీలకు: మొదటి తరగతి: 1-20, రెండవ తరగతి: 0-80.
(Trupix) —విజయ విడుదల.



Edited Printed and Published by N. Narotham Reddy M A for the Golkonda Publication Limitd At the Golkonda Printing Press Hyderabad


## లేఖావళి

### కరీంనగరం బాలికల హైస్కూలు దుస్థితి

అయ్యా!

కరీంనగరం జిల్లా అంతటికీ ఒకే ఒక బాలికోన్నత పాఠశాల ఉన్నది. ఉన్న ఒక్క పాఠశాలలోనైనా ఉపాధ్యాయులు తగినంత మందిలేరు. ట్రేనింగ్ అయిన డిగ్రీ టీచర్స్ ప్రధానోపాధ్యాయితో సహా ఇద్దరు మాత్రమే ఉన్నారు. హెచ్. ఎస్. సి చదివిన ఉపాధ్యాయులు హెచ్. ఎస్. సి విద్యార్థినులకు చెప్పుతున్నారు. ఇందువలన టీచర్స్ స్టాఫ్ లేక విద్యార్థినులు తమ పబ్లిక్ పరీక్షలలో సరిగ పాస్ కాలేక పరీక్షల స్టాండర్డు పడిపోతున్నది. మూడు సంవత్సరాల క్రితం నుంచి ఆ పాఠశాల పరీక్షల స్టాండర్డు చూస్తే దాదాపు 50మంది విద్యార్థినులలో యే ఒక్కరు, ఇద్దరికన్న (సంవత్సరానికి) ఎక్కువ పాస్ కావడము లేదు. ఫర్నిచర్ లేనందున క్రిందనే కూర్చుంటున్నారు. సైన్సు పరికరములు సరిగా లేవు. సైన్సు, మాథమెటిక్స్ తదితర ఉపాధ్యాయులు లేదు. కావున వారి వివిధ వైజ్ఞానిక సాంస్కృతిక కార్యక్రమాలు గేమ్సు, ఎ. సి. సి తదితర పనులు సరిగా జరగడంలేదు. కావున వెంటనే వారికి ఉపాధ్యాయులు, సైన్సు ఫర్నిచరు తదితర పరికరములు విద్యాబోధనాలోపాలు పరిశీలించి తగిన వసతులు కల్పించాలని బాలికల విద్యా శాఖాధికారిణిని కోరుతున్నాను.

ఇట్లు.
యం. వి. నర్సింహారెడ్డి.
కరీంనగరం జిల్లా విద్యార్థి సంఘం.

## వెండి, బంగారు ధరలు

సిద్ధంబర్ బజారు, ఫోన్ నెం. 4830
హైదరాబాద్, నవం80

| | |
|---|---|
| ఆర్నోక్ చిప్స్ | 184-75 |
| బంగారం | 195-00 |
| నవాన్ | 90.00 |
| వెండి తు॥ 100 కి | 226-00 |
| చిల్లర తు॥ 1 కి | 2-28 |

## సంగారెడ్డి తాలూకాలో లావుని భూములు

### పట్టాలు గావించుటలో పట్వారీల అన్యాయము

సంగారెడ్డి, డిసెం 2

ఏడు సంవత్సరముల నుండి పన్ను చెల్లిస్తూ దున్ని పంట పండించి బ్రతుకుచుండిన బీద రైతుల లావుని భూములను పట్టాలు చేయుటకు లావుని ప్రత్యేక శాఖ యొకటి ప్రభుత్వము ఏర్పాటు చేసినారు. ఈ శాఖలో పనిచేయు తహశీలుదారు గిర్దావర్లు గూడ ప్రత్యేకంగా నేర్పడియున్నారు. అయినను ఏయే గ్రామములలో నెందరు బీదరైతులు లావని భూముల వ్యవసాయము సాగించుచున్నారో వాటి వివరముల పట్టికలను సిద్ధ పరుచుట పట్వారీలకే యొప్పగించినారు. వారు దీనిని దుర్వినియోగ పరుచుకుంటున్నారు. అక్రమంగా లాభపడదలచి వ్యక్తిగత ద్వేషాలవలన పక్షపాత బుద్ధివలనపట్టికలను సిద్ధ పరుచుచున్నారు.

ఏడు సంవత్సరముల క్రిందట లావుని భూములను బీదరైతులకిచ్చుటలో పట్వారీలు అక్రమంగా లాభపడ్డారు. దీనిని నిరసించిన వారిని కనిపెట్టి తమకు గిట్టని రైతుల, యెడ పగ సాధింపబూని పక్షపాతంగా పట్టికల సిద్ధపరచి తగాదాలను పెంపుజేసి బీదరైతులను ఆఫీసులవెంట త్రిప్పుచున్నారు, వారికి నష్టము కలిగించుచున్నారు.

ఈ దిగువ విషయాలు విచారణకు రావలసి యున్నవి. లావుని భూములను సాగుచేయుచున్న వారినుండి పన్ను యే విధముగా వసూలుచేయబడినది. పట్వారీలు వ్రాసియిచ్చిన పావతీలు యెంతవరకు క్రమంగా యున్నవి. వారు చేసిన అక్రమ వసూళ్ళు, పిర్యాదితమైన భూ సంపద గలవారికి పట్వారీలు పంచి యిచ్చిన లావుని భూముల వివరాలు. లావుని భూములను దున్ను రైతు స్థితిగతులు దున్నబడక ముందు లావుని భూముల స్వరూపగతులు, రైతుకు అట్టిభూమి యెట్టి స్థితిలో యొప్పగించినారు, రైతు పట్వారి విరిద్దరిమధ్యగల సానుకూలత యెంతవరకున్నది. వివరంగా విచారణకు రావలసి యున్నది.

బీద రైతుల నష్టపరుచు వివాదగ్రస్తమైన పట్వారీలు గావించు తప్పుల క్రమ విచారణ గ్రామరైతుల సమక్షమున జరుగుట కర్తవ్యమైయున్నది. పట్వారీలనుండి వచ్చిన పట్టికలే పరమ సత్యములని బీదరైతులకు పట్టాలు చేయుటలో అన్యాయము గావింపగూడదు. సరియైన విచారణతో వెంటనే పట్టాలు గావించి వారికి జీవనోపాధుల గలిగించుట ప్రభుత్వ కర్తవ్యము. తహసీలుదార్లు డిప్యూటి కలెక్టర్లు జిల్లా కలెక్టర్లు వ్యవసాయ శాఖాధికారులు యిది గమనించాలని కోరుచున్నాను. పక్షపాతంగా పట్టికలను సిద్ధము చేయు పట్వారీలపై తగుచర్య తీసుకొనుట యుచితము.

## వరంగలుపట్టణకాంగ్రెస్

### నూతన కార్యాలయ ప్రారంభోత్సవం

(మా. వి.)

వరంగల్, డిసెం 2

వరంగల్ పట్టణకాంగ్రెస్ నూతన కార్యాలయాన్ని రాష్ట్ర లఘుపరిశ్రమలశాఖామంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ ప్రారంభించారు

ఈసభకు నగరంలోని వివిధమండల కాంగ్రెసు సంఘాలవారు, సహకార సంఘాల ప్రతినిధులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రముఖ పౌరులు విచ్చేశారు.

శ్రీ వి. సత్యదేవ్ అధ్యక్షతవహించారు.

ఈ సందర్భములో కాంగ్రెసు ఆశయాదర్శాలు, కార్యకర్తల కర్తవ్యం వగయిరా అంశాలపై మంత్రిగారు సందేశాన్ని ఇచ్చారు.

కాంగ్రెసు ఆధ్వర్యంలో దేశంలో కొనిరాబడిన మహత్తర పరిణామాలు అభ్యుదయ ప్రజాస్వామిక కార్యకలాపాలను గూర్చి మంత్రి ప్రస్తావించారు

ఆర్థిక సమతాసాధనకు ప్రభుత్వాలు రూపొందిస్తున్న మనోన్నత పథకాలను, వాని ప్రయోజనాన్ని గూర్చి ప్రజలకు ప్రబోధించవలసిన ఆవశ్యకతను గూర్చి ఆయన కార్యకర్తలను హెచ్చరించారు

పట్టణ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ యం. యాదగిరి ధన్యవాదము లర్పించారు.

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ఈ నగరంలో ఏర్పాటు చేయబడిన అనేక కార్యక్రమాలలో పాల్గొని నిర్విరామముగా వివిధ సహకార సంఘాలను, గ్రామీణ పరిశ్రమలను పర్యవేక్షించారు. వీరివెంట రాష్ట్ర శాసనసభ్యుడు శ్రీ టి. హయగ్రీవాచారి, పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ ఆరెల్లి బుచ్చయ్య, జిల్లాకాంగ్రెసు ఉపాధ్యక్షులు డా॥ టి. యస్. మూర్తి, జిల్లా వెనుకబడిన జాతుల సంఘ అధ్యక్షులు శ్రీ వి. రంగనాయకులు గాంలు ఉన్నారు.

నగరంలో వీరిరాక సందర్భముగా ముఖ్యవీధులలో హైద్రాబాద్ కేంద్ర చేనేత సహకార సంఘం, జంపఖానా చేనేత సహకారసంఘం, తివాచీచేనేత సహకారసంఘం, నవాబు చేనేత సహకార సంఘం, అద్దకం పారిశ్రామిక సహకార సంఘాలవారు (ఆర్చీలు) సింహద్వారాల నిర్మించారు.

మంత్రిగారికి రెండురోజులు వరంగల్‌లో దాదాపు నూరు సంస్థలు సన్మాన పత్రాలు సమర్పించి సత్కరించాయి.

## వరంగల్ పట్టణంలో పరిశ్రమల అభివృద్ధి

### మున్సిపాలిటీ చేయూత ఇవ్వాలని శ్రీ కొండా లక్ష్మణ్

(మా. వి.)

వరంగల్, డిసెం 2

"వరంగల్ పురపాలక సంఘము వారునగరంలో ఏ ప్రాంతాన్నయినా పరిశ్రమల నెలకొల్పటానికి నిర్దేశించి, నీరు, విద్యుచ్ఛక్తి వగైరా ఏర్పాట్లు గావించి పారులలో పారిశ్రామిక రంగంపై ఆసక్తిని పెంపొందించాలని. అప్పుడు ఎటువంటి సహకారము కావాలన్నా ప్రభుత్వము చేయగలదని" రాష్ట్ర లఘు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ వరంగల్ పురపాలక సంఘంవారు తమకు ఇచ్చిన సన్మానానికి సమాధానముగా అన్నారు.

హన్మకొండ పురమందిరంలో జరిగిన ఈ సభకు పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ ఆరెల్లి బుచ్చయ్య అధ్యక్షత వహించారు.

సన్మాన పత్రంలో రాజధాని తర్వాత ప్రధాన నగరమయిన వరంగల్ నగరాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి పరచాలనీ, రాజధానిలో నెలకొల్పటానికి ప్రభుత్వం యిస్తున్న కొన్ని గ్రాంటులను వరంగల్ కుకూడా వర్తింప జేయవలెనని అభ్యర్థించారు.

ఈ సభలకు అధికార, అనధికార ప్రముఖులు చాలామంది విచ్చేశారు. మంత్రిగారికి వరంగల్ కోట సింహద్వారం చెక్కిన రజతఫలకం కోటలోని శిల్పవిశేషాలుగల ఫొటోలు అల్బం బహూకరించారు.

మన రాష్ట్రములో పారిశ్రామిక అభ్యుదయంకోసం మూడవ ప్రణాళికలో 20 కోట్లు కేటాయించారు. నిజానికి ఈ మొత్తం ఎంతమాత్రము సరిపోదు. కేవలం ప్రభుత్వం ఒక్కటే పూనిక చూపినంతమాత్రాన ఆంధ్రప్రదేశ్ కాని, వరంగల్ నగరం కాని పారిశ్రామిక కేంద్రం కాజాలవు అన్నారు మంత్రిగారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

మనదేశం వ్యావసాయిక మయినది. ఈదేశాన్ని పారిశ్రామికంగా కూడా దేయాలని భారీఎత్తున ప్రణాళికలు రూపొందించబడుతున్నాయి. అయితే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పరిశ్రమలు, రాష్ట్రప్రభుత్వం ఇచ్చే పరిశ్రమలతోబాటు ప్రజలు కూడా పరిశ్రమల నెలకొల్పటానికి ముందుకు వస్తే దేశం, రాష్ట్రం, వరంగల్ నగరంతో సహా పారిశ్రామికం అయిపోతాయి.

వరంగల్ తెలంగాణా ప్రాంతాన ప్రసిద్ధిగల వ్యాపార కేంద్రం శ్రీమంతులయిన వ్యాపారులు ఈ నగరంలో వున్నారు. కాని వారిని పారిశ్రామిక రంగంలోకి మళ్ళించే ప్రయత్నము జరుగలేదు. ఎవరయినా పరిశ్రమల నెలకొల్పుటకు ముందుకువస్తే వారికి అనేక ఆటంకాలు జరుగుచున్నాయి. విద్యుత్తు, నీరు, స్థలం లభించటం దుర్భరమయి పోతున్నవి. అలాంటి వారికి సర్వసౌకర్యాలు పురపాలక సంఘం కల్పించి ప్రోత్సహించాలి. భారతదేశంలో అభివృద్ధి పొందిన బాంబై, మద్రాస్, బెంగుళూరువంటి నగరాలలో నెలకొల్పబడిన పరిశ్రమలను ఉత్సాహ వంతులయిన వారికి చూపి వానివలన లాభనష్టములను వారు అవగాహనచేసు. నే ఏర్పాటు పురపాలక సంఘం చేయవచ్చు. ఒక స్థలాన్ని నిర్దేశించి అక్కడ సౌకర్యాలు కల్పించి ఉత్సాహ వంతులయిన వారికి అవకాశము ఇస్తే పరిశ్రమల నెలకొల్పటానికి అవసరమయిన ఇతర విధి- డబ్బుతో సహకారాన్ని ప్రభుత్వం కల్పిస్తుంది అన్నారు శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ. ఇంకా వారిలా అన్నారు:

పేదవారిపేటలో వసతి సౌకర్యాలను, పరిశుభ్రత, మంచినీరు వగైరా సౌకర్యాలను పురపాలక సంఘం విధిగా కల్పించాలనీ, పెరుగుచున్న జనాభాదృష్ట్యా- నగరాభ్యుదయంకోసం నూతన గృహ నిర్మాణాలకు అనుమతుల నివ్వాలని శ్రీ లక్ష్మణ్ సూచించారు.

ఉపాధ్యక్షులు శ్రీ రాజేన్ బాబు మంత్రిగారికి, సభ్యులకు, ఈ సమావేశానికి హాజరయిన వారికి ధన్యవాదాలర్పించారు.

ఈ సందర్భంగా పురపాలక సంఘము ప్రధాన మంత్రిగారి గౌరవార్థం అల్పాహార విందు ఏర్పాటు చేయబడింది. అధికార, అనధికారులు ఈ విందులో పాల్గొన్నారు

## ముధోలు తాలూకా చల్వాయి

### ఉపసర్పంచ్ రాజీనామా

ముధోలు, డిసెం 2

ముధోలు తాలూకా చల్వాయి గ్రామపంచాయతీ బోర్డున ఉపసర్పంచ్‌గా ఉన్నాను సర్పంచ్‌గారైన శ్రీ కె. ముత్తిరెడ్డిగారిపైన పంచాయతీ సభ్యులు 8-11-60 తేదీన అవిశ్వాస తీర్మానము ప్రకటన గావించుటవల్ల శ్రీ తహసిల్దార్ గారును శ్రీ ఎక్సైజ్ ఆఫీసర్ గారును విచారించిరి. నేను అభిప్రాయభేదములను వారించుటకేర్పాటు చేసిన సందర్భమున, సభ్యులందరు అంగీకరించుటచే సమస్య నిర్మూలింపబడినది

విచారణజరిగిన మరునాడు పంచాయతీ సభ్యులైన మేడిపెల్లి, దుర్గులును శ్రీ సర్పంచ్‌గారి అనుయాయులు అసత్యముగా తిట్టి బజారులో కొట్టినారు. ఆమరునాడు పి. దాన్యల్ అను మా పంచాయతీ గుమస్తాను కొట్టినారు. ఇది గ్రామ శాంతికి భిన్నమైన దురంతమగుటచేతను ముందుముందు అరాచకమగు సూచనలున్నందునా ఉపసర్పంచ్ పదవితోపాటు పంచాయతీ మెంబర్ పిప్పుకు గూడా రాజీనామా చేస్తున్నాను.

## గుడ్డూరు విశ్వకర్మ ఇత్తడి పారిశ్రామిక సంఘం

వరంగల్, డిసెం 2

రాష్ట్ర లఘు పరిశ్రమల శాఖామాత్యులు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీగారిని మానుకోట తాలూకాకు చెందిన గుడ్డూరు గ్రామ విశ్వకర్మ ఇత్తడి పారిశ్రామిక సహకార సంఘ ప్రధాన శ్రీయుతులు డి. రాములింగాచారి (అధ్యక్షులు) పి. వెంకట్రామ నర్సయ్య (కార్యదర్శి) రామకృష్ణమాచారి (సభ్యులు) కలిసి వారి సంస్థ ప్రధాన మెమొరాండం సమర్పించి వారి సాధక బాధకాలను మంత్రి గారికి వివరించారు.

మెమొరాండంలో ఈలావుంది.

ఈ సహకార సంఘము రిజిష్టరు చేయబడి 2 సంవత్సరములు కావచ్చినను సభ్యుల యొక్క అవిద్యవలన ఇండస్ట్రీసు శాఖ వారి ఉపేక్షవలన వారికి పెట్టి ఆర్థిక సహాయము జరుగలేదు. 49 మంది సభ్యులుకల ఆ సంఘమునకు రు.1,000/-లుమాత్రమే వాటా ధనము ప్రోగు చేయబడెను. సంఘము సక్రమముగా సభ్యులందరికి పని కల్పించాలంటే కనీసం 45,000/-లు వర్కింగ్ కాపిటల్ కావాలి. దీనిని సమర్థిస్తూ ఒక నమూనా స్కీమును జతచేసిరి.

(మా. వి)

.....

### డిసెంబరు 11 వ తేదీనుంచి

ప్రతి శనివారంనాడు రాత్రి 7-15 గంటలకు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ కార్యకలాపాల గురించి ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం తెలుగులో ఒకసమీక్షను ప్రసారము చేస్తుంది. హైదరాబాద్-బి. విజయవాడ మీటర్లపై ఈ సమీక్షను వినవచ్చును.

## సంక్షిప్తవార్తలు

### కార్మిక ఉపాధ్యాయుల శిక్షణకై

హైదరాబాదు, డిసెం 2

అభ్యర్థిపత్రాల స్వీకరించు తుదితేది డిసెంబర్ 10 వరకు పొడిగించబడినది. అభ్యర్థి పత్రాలు కార్మిక విద్యా కేంద్రము (హైదరాబాద్) లో స్వీకరించబడును.

... ... ...

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చల సారాంశమును డిసెంబర్ 3 నుండి అన్ని శనివారాలందు సాయంత్రం 7-15 గంటలకు హైదరాబాద్ ఆకాశవాణి కేంద్రం నుండి ప్రసారం చేయబడును. ప్రసారమును హైదరాబాద్ "బి" విజయవాడపై వినవచ్చును.

... ... ...

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ పెమ్మరాజు వెంకటరావు ఎమ్.ఎల్.సి. కుమారుడు శ్రీ వెంకటసుబ్బరాయుడు వివాహము యువ హన్మంతరావు కుమార్తె కుమారి ప్రియంవదతో డిసెంబర్ 3న ఉదయం విజయవాడ యందలి కన్యాగృహమందు జరుగును. డిసెంబర్ 7 న సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్ నందలి గాంధీ భవన్‌లో విందు యేర్పాటు చేయబడినది.

... ... ...

ప్రణాళికా మంత్రి శ్రీ పి. రంగారెడ్డి ప్రతిపాదనపై ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయత్ చట్టం (1959) పై జాయింట్ సెలక్టు కమిటీ నివేదిక సమర్పించు గడువును 1961 మార్చి వరకు ఆంధ్రప్రదేశ్ శాసన సభ నేడు అనుమతించింది.

### లుముంబా కుటుంబ సభ్యుల అరెస్టు

లియోపాల్డువిల్లి, డిసెం 2

లియోపాల్డువిల్లికి 610 కిలోమీటర్ల దూరంలోగల కిక్విట్ పట్టణములో లుముంబా కుటుంబ సభ్యులు ఐదుగురు అరెస్టు చేయబడినారు.

### కామన్వెల్తు ప్రధానుల సమావేశాన్ని గూర్చి మాక్మిలన్ ధ్రువీకరణ

లండన్ డిసెం 2

బ్రిటిష్ ప్రధాని హెరాల్డు మాక్మిలన్ కామన్స్ సభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ కామన్వెల్తు ప్రధానుల సమావేశం వచ్చే మార్చి 8న ప్రారంభమౌతుందని ధ్రువపరిచారు.

.....

### సహకార బ్యాంక్ సిబ్బందికయి వేతన నిర్ణాయక సంఘము

హైద్రాబాద్, డిసెంబర్ 2

ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంక్ ఉద్యోగుల సుహృద్యతులు శ్రీ జి. వెంకటస్వామి, కార్యదర్శి శ్రీ అమరేంద్ర నాయుడు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యను, కార్మిక మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డినికలిసి రాష్ట్ర మంత్రివర్గ సహకార బ్యాంక్‌లందు పని చేయుఉద్యోగుల ఇబ్బందులను తెలియజేయు పత్రాలను సమర్పించారు.

వేతనాలను, భృతులను మొదలగు వాటిని పరిశీలించుటకు వేతననిర్ణాయక సంఘము నొకదానిని యేర్పరచాలని వారు మంత్రులను కోరారు. ముఖ్యమంత్రి అన్ని విషయాలు విని తగుసహాయం చేస్తానని హామీయిచ్చారు. వేతన నిర్ణాయక సంఘము నేర్పరచుటకు ముందు సహకార శాఖాధికారుల, సంఘ ప్రతినిధుల, ప్రభుత్వ ప్రతినిధుల త్రైపాక్షిక సమావేశమునత్వరలోనే ఏర్పాటు చేయుటకై కార్మిక మంత్రి హామీ యిచ్చారట.

## భారత ప్రభుత్వపు ఉపకార వేతనాలు

### 15 మంది విద్యార్థులకు లభ్యం

హైద్రాబాదు, డిసెం 2

భారతదేశంలో మెట్రిక్యులేషను అనంతరపు చదువులకు విద్యార్థి ఉపకార వేతనాలను బహూకరించే పథకం క్రింద 1960-61వ సంవత్సరానికై దిగువ పేర్కొన్న 75మంది విద్యార్థులకు భారతప్రభుత్వం ఉపకార వేతనాలు బహూకరించింది. ఈ పథకం క్రింద మన రాష్ట్రానికి 16 ఉపకార వేతనాలు కేటాయించారు. బి. ఎ. మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సు విద్యార్థికి బహూకరించవలసివున్న మరో ఉపకార వేతనం తరువాత ప్రకటిస్తారు.

1. శ్రీ ఆర్. సుబ్రహ్మణ్యం రెడ్డి, తిరుపతి ఎన్. వి. ఆర్ట్సు కళాశాల విద్యార్థి, తిరుపతి, 2. శ్రీ యు. వీరయ్య చౌదరి, ఆంధ్రలయోలా కళాశాల, విజయవాడ, 3. శ్రీ వి. రామకృష్ణారెడ్డి, ఎన్. వి. ఆర్ట్సు కళాశాల, తిరుపతి, 4. శ్రీ డి. రామ్‌రెడ్డి, నిజాం కళాశాల, హైద్రాబాదు, 5. వి. చంద్రశేఖరరావు, ఆంధ్ర లయోలా కళాశాల, గుణదల, 6. శ్రీ వి. హెచ్ వెంకటనారాయణరాజు, డబ్ల్యు. జి. వి. కళాశాల, భీమవరం, 7. శ్రీ రాజా మోహనరావు, పి. వి. ఎన్. కళాశాల నిడుబ్రోలు, 8. శ్రీ పి. వి. వి. సత్యనారాయణమూర్తి, ఎ. ఎం. ఎ. ఎల్. కళాశాల, అనకాపల్లి;

బి. ఎ/ 3-యేండ్ల డిగ్రీకోర్సు: 1. సి హరినారాయణ సైన్సు కళాశాల ఉస్మానియా విశ్వవిద్యాలయం హైదరాబాదు. 2. వి. నాగరాజు, ప్రభుత్వకళాశాల, అనంతపురం. 3. కుమారి యస్. కె. పద్మావతి, ఎ. సి. కళాశాల గుంటూరు.

ఎం.ఎ. 1. షకూర్ అహ్మద్. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ కళాశాల, తిరుపతి, 2. కె. వి. వి. యల్. నరసింహారావు, కనుమోర్రి వెంకటకృష్ణారావు, నర్సాపురం, పశ్చిమ గోదావరిజిల్లా, 3. కుమారి టి. వి. సుబ్బలక్ష్మి. శ్రీ టి. వి. ఎల్. నరసింహము, విజయనగరం - (ప్రవేశము ఏర్పాటుగావాలి) 4. మహ్మద్ ఫిరోజ్ అహ్మద్ చిన్నలజారు, వెల్లూరు. (ప్రవేశించవలసివుంది).


శీతాకాలము తిరిగి వచ్చును!

గృహాలంకరణకొరకు నూతన వస్తువుల గురించి
ఆలోచించ వలసిన సమయము.
ముదురు రంగులు మందముగల దుస్తులు
కటిక చీకటిలోను కాంతి పుంజముల జల్లులు
మంచి పనితనముగల ఇత్తడి, రాగి విగ్రహములు
అహ్లాద కరమైన రంగులతో అందమైన మృన్మయ పాత్రలు
శీతాకాలపు మీ వస్త్రములు ఆభరణములను సురభిళింపజేసే వస్తుజాలము
మీ వాడుకకు ఆనందానికి ఉద్దేశింపబడి పురోభివృద్ధి పథములోనున్న
చేతి కళా నైపుణ్యమును గమనించండి.
భారతీయ చేతిపనులు
అఖిల భారత చేతిపనుల సంఘం
భారత ప్రభుత్వ వాణిజ్య పరిశ్రమల మంత్రాంగము.
DA 60/534.